స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 117 | సోమవారం, సెప్టెంబర్ 14, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 117 | MONDAY, SEPTEMBER 14, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## చౌటుప్పల్ మున్సిపాలిటీలో ముమ్మరంగా వర్షపు నీటి తొలగింపు పనులు

- 12, 13, 14 ,18 వార్డుల్లో స్వయంగా పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్
- క్షేత్రస్థాయిలో సిబ్బందితో కలిసి రోడ్లు, ఇండ్లలోకి వచ్చిన నీటిని డ్రైనేజీలోకి మళ్ళించే పనుల పూర్తి

2

## వినాయక చవితి శుభాకాంక్షలు



పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు 'వార్త వేదిక సూర్య' వినాయక చవిచి పర్వదిన శుభాకాంక్షలు. పండుగ సందర్భంగా కార్యాలయానికి సోమవారం (14.09.2026)నాడు సెలవు. కనుక మంగళవారం (15.09.2026) నాటి సంచిక వెలువడదు. పునర్దర్శనం బుధవారం (16.09.2026).

- ఎడిటర్



## ప్రకటనలు, ఫైళ్లలో కాదు..
# ఫలితాలూ చూపాలి

- సాంకేతికతను ఆయుధంగా మార్చవద్దు
- సుస్థిర అభివృద్ధి, ఆరోగ్య భద్రతపై కీలక నిర్ణయాలు
- బీమా వ్యవస్థ, ధాన్య మార్కెట్‌కు పుతిన్ ప్రతిపాదన
- సమీకృత మార్కెట్ నిర్మాణానికి జిన్‌పింగ్ పంచసూత్ర ప్రణాళిక
- విజయవంతంగా ముగిసిన 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు
- రూల్ టేకర్ నుంచి రూల్ షేపర్‌గా మారాలి
- ఢిల్లీ డిక్లరేషన్‌ను కాలపరిమితితో అమలు చేయాలని బ్రిక్స్ దేశాలకు మోదీ సూచన
- బ్రిక్స్ ఇక కేవలం దేశాల కూటమి కాదని, పరిష్కారాల వ్యవస్థ అన్న ప్రధాని
- 'బ్రిక్స్' సదస్సులో గ్లోబల్ సౌత్ దేశాల పాత్రపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు
- మీ విలువైన సహకారానికి ధన్యవాదాలు
- బ్రిక్స్ ముగింపు సమావేశంలో ప్రధాని మోదీ
- వచ్చే ఏడాది బ్రిక్స్ సారథ్య బాధ్యతలు చైనాకు



**న్యూఢిల్లీ:** బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు రెండో రోజు ప్రధాని నరేంద్ర మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. బ్రిక్స్ దేశాలు తీసుకున్న నిర్ణయాలు కేవలం పత్రాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో కనిపించే ఫలితాలుగా మారాలని స్పష్టం చేశారు. ఢిల్లీలో ఆమోదించిన డిక్లరేషన్, బ్రిక్స్ దేశాల ఉమ్మడి లక్ష్యాలకు స్పష్టమైన దిశ చూపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన 18వ బ్రిక్స్ సదస్సు ముగింపు సమావేశంలో ఆదివారం మధ్యాహ్నం మోదీ మరోసారి మాట్లాడారు. రెండు రోజుల పాటు జరిగిన చర్చలు బ్రిక్స్‌పై తమ నమ్మకాన్ని మరింత పెంచాయని అన్నారు. బ్రిక్స్ కేవలం కొన్ని దేశాలు కలిసి పనిచేసే వేదిక మాత్రమే కాదని, ప్రపంచ సమస్యలకు పరిష్కారాలు వెతికే వ్యవస్థగా మారుతోందని పేర్కొన్నారు. బ్రిక్స్ సదస్సులో తీసుకున్న నిర్ణయాలను ఇకపై కాలపరిమితితో అమలు చేయాల్సిన అవసరం ఉందని మోడీ మిగతా 2లో..

## చవితి వేడుకలకు
# సర్వం సిద్ధం

### ముస్తాబైన ఖైరతాబాద్ మహా గణపతి

- 69 అడుగుల ఎత్తు.. పంచముఖ సంకటహర మహాగణపతిగా కొలువుదీరనున్న విఘ్నేశ్వరుడు
- ఉదయం 6 గంటల నుంచే ప్రత్యేక పూజలు
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు
- ఖైరతాబాద్ పరిసరాల్లో భారీగా పోలీసుల బందోబస్తు
- విఘ్నేశ్వరుడి కృపతో ప్రజలంతా ఆనందం, ఆరోగ్యంతో వర్ధిల్లాలి: సీఎం



**హైదరాబాద్/ఖైరతాబాద్, సెప్టెంబర్ 13 (వార్త వేదిక సూర్య):**

72వ ఏట మహాగణపతి చవితి వేడుకలకు ఖైరతాబాద్ ముస్తాబైంది. త్వరలో వినాయక చవితి సందడి మొదలు కానుంది. అయితే, తెలుగు రాష్ట్రాల్లో ఖైరతాబాద్ విఘ్నేశునిది ప్రత్యేక స్థానం. ప్రతిసారీ లంబోదరుడు అత్యంత ఎత్తైన, విశిష్ట రూపంలో దర్శనమిస్తాడు. ఈసారి బడా గణేశుడు 69 అడుగుల్లో పంచముఖ సంకటహర మహాగణపతిగా దర్శనమివ్వనున్నట్లు ఖైరతాబాద్ ఉత్సవ కమిటీ తెలిపింది. విగ్రహానికి ఓవైపు కాళీమాత, మరోవైపు సోమనాథ జ్యోతిర్లింగం ప్రతిమలను ఏర్పాటు చేయనున్నారు. ఈసారి కూడా ఈ భారీ విగ్రహాన్ని శిల్పి రాజేంద్రన్ సిద్ధం చేయనున్నారు. ఇవాళ విగ్రహ ఏర్పాటు కర్రపూజ నిర్వహించారు. సెప్టెంబర్ 14న చవితి పండగ జరగనుండగా, మిగతా 2లో..



# ఆసియా కప్ ఛాంపియన్ టీమిండియా

- 8 టైటిళ్లతో చరిత్ర సృష్టించిన హర్మన్ సేన
- శ్రీలంకపై 72 రన్స్ తేడాతో విజయం
- టీమిండియా విక్టరీపై దేశ వ్యాప్తంగా ప్రశంసలు

**దుబాయ్:** దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన ఆసియా కప్ 2026 గ్రాండ్ ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ శ్రీలంకను టీమిండియా అన్ని విభాగాల్లోనూ చిత్తు చేసింది. 72 పరుగుల భారీ తేడాతో లంకను తొక్కిపడేసిన హర్మన్‌ప్రీత్ సేన, రికార్డు స్థాయిలో 8వ సారి ఉమెన్స్ ఆసియా కప్ టైటిల్‌ను సగర్వంగా కైవసం చేసుకుంది. 2024 ఫైనల్లో చవిచూసిన ఓటమికి దుబాయ్ వేదికగా పక్కా రివెంజ్ తీర్చుకుంది. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్.. ఓపెనర్లు షఫాలీ వర్మ (68), స్మృతి మంధాన (59) విధ్వంసంతో 20 ఓవర్లలో 183/5 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఇక184 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంకకు ఇండియన్ బౌలర్లు చుక్కలు చూపించారు. క్రమం తప్పకుండా శ్రీచరణి (4 వికెట్లు), దీప్తి శర్మ (3వికెట్లు) వికెట్లు తీస్తూ లంకను 111 పరుగులకే కట్టడి చేసి 72 పరుగుల విజయంతో ఆధిపత్యాన్ని చాటారు. కాగా లంక బ్యాటర్లలో చమరి అథాపత్తు (36), విష్మి గుణరత్నే (20), నీలక్షికా సిల్వా(22) మాత్రమే కాసేపు పోరాటం చేసినప్పటికీ, మిగతావారి నుంచి ఎలాంటి సపోర్టు లేకపోవడంతో లంక ఘోరంగా ఓడిపోయింది.

### పీసీబీ చీఫ్ నఖ్వీకి ఘోర పరాభవం

చారిత్రాత్మక విజయంతో ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలిచిన టీమిండియా, ముందుగా నిర్ణయించుకున్నట్లే పాకిస్థాన్ దౌత్య వైఖరికి నిరసనగా కఠినంగా వ్యవహరించింది. ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడిగా, పీసీబీ చీఫ్‌గా ఉన్న మొస్సిన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని గానీ, ప్రైజ్ మనీని గానీ స్వీకరించేందుకు నిరాకరించి శత్రుదేశ ప్రతినిధికి దిమ్మతిరిగే షాక్ ఇచ్చింది. ఆపరేషన్ సింధూర్ పరిణామాలతో భారతదేశ గౌరవానికే పెద్దపీట వేస్తూ మ్యాచ్ నెగ్గడమే తమ సమాధానమని ఇండియన్ ఉమెన్స్ టీమ్ నిరూపించింది. కాగా మైదానంలో ప్రదర్శించిన ఆధిపత్యంతో పాటు, దౌత్యపరంగా కూడా పీసీబీకి కోలుకోలేని దెబ్బకొట్టిన టీమిండియా విక్టరీపై దేశ వ్యాప్తంగా ప్రశంసల వర్షం కురుస్తోంది.

# ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం

- రాజకీయాల్లోనూ వాటా సాధించుకోవాలి
- సౌమ్యులు, ఆత్మాభిమానం, ఆర్థిక క్రమశిక్షణ కలిగిన వారు.. అందుకే.. గల్లాపెట్టె వ్యవహారం ఆర్యవైశ్యులకే
- రోశయ్య దూరదృష్టి వల్లే తెలంగాణకు మిగులు బడ్జెట్
- ఎంతమంది ముఖ్యమంత్రులు మారినా.. ఆర్థిక మంత్రిగా రోశయ్యే ఉన్నారు
- హైదరాబాద్‌లో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి రోశయ్య విగ్రహం ఏర్పాటు చేస్తా
- ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ సభలో సిఎం రేవంత్‌రెడ్డి
- ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన్‌కు భూమిపూజ చేసిన సీఎం





**హైదరాబాద్/ఉప్పల్, సెప్టెంబర్ 13 (వార్త వేదిక సూర్య):**

ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం, ఆర్థిక క్రమశిక్షణ కలిగిన వారని, అందుకే నాడు కాంగ్రెస్ హయాంలో గల్లాపెట్టె వ్యవహారం ఆర్యవైశ్యులకే ఇచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. పేదరికం ఉన్నా వారు కడుపులో దాచుకుంటారని స్పష్టం చేసారు. ఆదివారం హైదరాబాద్ ఉప్పల్ భగాయత్‌లో ఆర్య వైశ్య ఆత్మగౌరవ భవన్‌కు భూమిపూజ చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటేనే బలమని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే, ఆర్యవైశ్య భవన నిర్మాణానికి సహకరిస్తానని అన్నారు. ఆర్యవైశ్య సోదరులు పేదలకు ఉదారంగా అప్పు ఇస్తారని, తాను సుదీర్ఘ కాలం రాజకీయాల్లో రాణిస్తానని మాజీ సీఎం రోశయ్య గుర్తించారని పేర్కొన్నారు. అసెంబ్లీలో దూకుడుగా మాట్లాడుతుంటే ఆవేశం తగ్గించుకోవాలని చెప్పారని, ఆవేశానికి ఆలోచన తోడయితే భవిష్యత్ ఉంటుందని రోశయ్య సలహా ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. రోశయ్య ఎవరినైనా విమర్శిస్తారు కానీ దూషించరని కొనియాడారు. మిగతా 2లో..



2లో..

# కాంగ్రెస్‌లోనే కొనసాగుతాం

- పదవి పోయిందని ఇంట్లో కూర్చోను
- పార్టీ మార్పు రూమర్స్‌పై క్లారిటీ ఇచ్చిన కొండా సురేఖ దంపతులు
- సురేఖను సారీ చెప్పమన్నారు.. కానీ చెప్పలేదు: కొండా మురళి
- మున్సిపల్ ఎన్నికల్లో సీట్లన్నీ గెలుస్తాం
- ఎవరెంత ప్రయత్నం చేసినా వరంగల్ ఈస్ట్ నుంచే పోటీ చేస్తా
- గెలిచాక మళ్లీ ప్రభుత్వంలోకి వస్తా.. మరోసారి మంత్రి పదవి చేపడతా
- రాహుల్‌ను ప్రధాని చేయడమే తమ లక్ష్యం
- వరంగల్‌లో కార్యకర్తల భేటీలో మాజీ మంత్రి కొండా సురేఖ దంపతులు

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు శుభవార్త

## వారంలో అలాట్‌మెంట్ లెటర్స్!

మొత్తం 6,660 మంది అభ్యర్థుల క్షేత్రస్థాయి పరిశీలన పూర్తైనట్లు అధికారులు వెల్లడి



2లో..

## రేపు తిరుపతిలో సీఎం చంద్రబాబు పర్యటన

తిరుపతి, (వార్త వేదిక సూర్య):

ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పర్యటన నిమిత్తం మంగళవారం సాయంత్రం తిరుమలకు వస్తున్నారు.శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారికి పట్టువస్త్రాలను సమర్పిస్తారు. మంగళవారం సాయంత్రం 4గంటలకు హెలికాప్టర్‌లో ఉండవల్లి నుంచి బయలుదేరి తిరుపతి ఎస్వీ అగ్రికల్చరల్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు 5.30గంటలకు చేరుకుంటారు. అక్కడినుంచి నేరుగా రోడ్డు మార్గాన తిరుమలకు చేరుకుని పద్మావతి అతిధిగృహంలో కొంతసేపు విశ్రాంతి తీసుకుంటారు. 8గంటలకు పట్టువస్త్రాలు సమర్పించి శ్రీవారిని దర్శించుకుంటారు. 8.45 గంటలకు ఆలయంలో 2027వ సంవత్సరానికి సంబంధించి టీటీడీ క్యాలెండర్లు, డైరీలు ఆవిష్కరిస్తారు. 9గంటలకు వాహన మండపం వద్దకు చేరుకుని పెద్దశేషవాహనసేవలో పాల్గొంటారు. అనంతరం పద్మావతి గెస్ట్‌హౌసకు చేరుకుని బస చేస్తారు.బుధవారం ఉదయం 8.40గంటలకు వైకుంఠం క్యూకాంప్లెక్స్–1లోని 17వ కంపార్టుమెంట్‌లో యాత్రికుల సౌకర్యార్థం ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభిస్తారు. 9.15గంటలకు అంబానీ కానుకగా అందించిన విద్యుత్ బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తారు. 9.35గంటలకు మరమ్మతుల అనంతరం సరికొత్తగా రూపుదిద్దుకున్న ఎస్వీ మ్యూజియాన్ని ప్రారంభిస్తారు.

# ప్రకటనలు, ఫైళ్లలో కాదు.. ఫలితాలూ చూపించాలి

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేశారు. నిర్ణయాలు, ప్రకటనలు కేవలం ఫైళ్లలో ఉండిపోకూడదని, ప్రజలకు నేరుగా ఉపయోగపడేలా వాటిని అమలు చేయాలని అన్నారు. చివరి స్థాయిలోనూ ఫలితాలు కనిపించేలా కలిసి పనిచేయాలని బ్రిక్స్ దేశాలకు పిలుపునిచ్చారు. ప్రపంచం ఇప్పుడు బ్రిక్స్ నుంచి కేవలం ఆలోచనలు, హామీలను మాత్రమే ఆశించడం లేదని అన్నారు. స్పష్టమైన ఫలితాలను కోరుకుంటోందని, బ్రిక్స్ మూడో దశాబ్దంలోకి అడుగుపెడుతున్న సమయంలో ఈ అంచనాలను అందుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.

### మీ విలువైన సహకారానికి ధన్యవాదాలు: మోడీ

దిల్లీ భారత్ మండపం వేదికగా 18వ బ్రిక్స్ సమ్మిట్ రెండోరోజు సమావేశాలు ప్రారంభమయ్యాయి. దిల్లీ డిక్లరేషన్, బ్రిక్స్ సభ్యదేశాల కొత్త అజెండా సహా వివిధ కీలక అంశాలపై తొలిరోజు చర్చలు ఉత్సాహభరితంగా సాగాయి. దీంతో రెండో రోజు చర్చలపై ఆసక్తి నెలకొంది. ఈ సమావేశాలకు సంబంధించిన లైవ్ అప్డేట్లు మీ కోసం! బ్రిక్స్ సదస్సుకు సహకరించి, విజయవంతం చేసిన భాగస్వామ్య దేశాలకు ప్రధాని మోదీ ధన్యవాదాలు తెలిపారు. 18వ బ్రిక్స్ సదస్సునకు మీ విలువైన సహకారానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అని మోదీ అన్నారు.

### గ్లోబల్ సౌత్ దేశాలు రూల్ టేకర్ నుంచి రూల్ షేపర్‌గా మారాలి

న్యూఢిల్లీ: గ్లోబల్ సౌత్ దేశాలు రూల్ టేకర్ నుంచి రూల్ షేపర్‌గా మారాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. 'బ్రిక్స్' సదస్సు రెండో రోజులో భాగంగా 'సమ్మిళిత ప్రపంచ పాలన, బహుపాక్షికత పటిష్టత' అనే అంశంపై సదస్సుకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ.. అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు, గ్లోబల్ సౌత్ దేశాల హక్కులపై ఆయన గళం వినిపించారు. ప్రపంచ సంక్షోభాల ప్రభావం గ్లోబల్ సౌత్ దేశాలపైనే ఎక్కువగా ఉంటోందని, కానీ నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో మాత్రం ఆ దేశాలు వెనుకబడి ఉన్నాయని ప్రధాని మోడీ అన్నారు. పిరమిడ్ ఆఫ్ ప్రివిలేజ్ ను ప్లాట్‌ఫార్మ్ ఆఫ్ పార్టనర్‌షిప్ గా మార్చాలని ఆయన పిలుపునిచ్చారు. నేటి ప్రపంచ వాస్తవాలకు తగ్గట్టుగా గ్లోబల్ గవర్నెన్స్ మారాలని, ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి వంటి కీలక సంస్థల్లో గ్లోబల్ సౌత్ దేశాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని ప్రధాని మోడీ డిమాండ్ చేశారు. గ్లోబల్ సౌత్ దేశాలు కేవలం నిబంధనలను పాటించేవిగా కాకుండా, నిబంధనలను రూపొందించే శక్తిగా ఎదగాలని తెలిపారు. బ్రిక్స్ వేదిక ద్వారా గ్లోబల్ సౌత్ దేశాలకు చెందిన యువ డిప్లొమాట్లు, విధానకర్తలకు సముచితమైన చర్చల నైపుణ్యాలు, శిక్షణ అందించవచ్చని అన్నారు. అదేవిధంగా ప్రపంచ వాణిజ్యానికి విశేష సేవలందిస్తున్న నావికులు (seafarers) సంక్షోభ సమయాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రధాని మోడీ ఆందోళన వ్యక్తం చేశారు. వారి రక్షణ కోసం సీఫేరర్స్ ఎమర్జెన్సీ సపోర్ట్ నెట్‌వర్క్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. మన భవిష్యత్తు ఉమ్మడిదే అయినప్పుడు, ఆ భవిష్యత్తును తీర్చిదిద్దే హక్కు కూడా అందరిదీ కావాలని ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని ముగించారు. ఈ సమావేశం ముగింపులో సభ్య దేశాల అంగీకారంతో న్యూఢిల్లీ బ్రిక్స్ లీడర్స్ డిక్లరేషన్ ఆమోదించబడింది.

## చవితి వేడుకలకు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఏడాదితో ఖైరతాబాద్ భారీ లంబోదరుడి ఉత్సవాలకు 72 ఏళ్లు పూర్తికానున్నాయి. ఈ సంవత్సరం 69 అడుగుల ఎత్తులోపంచముఖ సంకటహర మహాగణపతిగా కొలువుదీరనున్నారు. సోమవారం ఉదయం 6 గం. నుంచే మహా గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఉదయం 11 గం.కు గవర్నర్ దంపతుల చేతుల మీదుగా తొలి పూజ జరగనుంది. భక్తుల కోసం క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. ఖైరతాబాద్ మహా గణపతి పరిసరాల్లో భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు.

### విఘ్నేశ్వరుడి కృపతో ప్రజలంతా ఆనందం, ఆరోగ్యంతో వర్ధిల్లాలి: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలోని విఘ్నాలను తొలగించి అందరికీ ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం ప్రసాదించాలని ఆయన గణేశుని ప్రార్థించారు. వాడవాడలా వెలిసే వినాయక మండపాల్లో భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించుకోవాలని సీఎం ప్రజలను కోరారు. ఈ గణపతి నవరాత్రుల సందర్భంగా హైదరాబాద్ సహా అన్ని జిల్లా కేంద్రాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సీఎం ఆదేశించారు. ఈ సంవత్సరం కూడా వినాయకుని మండపాలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం

(మొదటి పేజీ తరువాయి)

రోశయ్య విగ్రహం హైదరాబాద్‌లో ఉండాలని నిర్ణయించామని, హైదరాబాద్‌తోనే తన అనుబంధం ముడిపడి ఉందని రోశయ్య చెప్పేవారని సీఎం వెల్లడించారు. ఆర్యవైశ్యులు ఆర్థిక క్రమశిక్షణ కలిగిన వారన్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ హయాంలో గల్లాపెట్టె వ్యవహారం ఆర్యవైశ్యులకే ఇచ్చామని అన్నారు. ఆర్థికలావాదేవీల్లో సలహాల కోసం ఆర్యవైశ్యులనే అడుగుతారని, సీఎంలు ఎంతమంది మారినా ఆర్థికమంత్రిగా రోశయ్యనే ఉన్నారని, రోశయ్య దూరదృష్టి వల్లే తెలంగాణకు మిగులు బడ్జెట్ వచ్చిందని కొనియాడారు. ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటేనే బలమని సూచించారు. ఆర్యవైశ్యుల బిడ్డ గాంధీ అంటే ప్రపంచంలో తెలియనివారు లేరని, ఆంధ్ర రాష్ట్ర కోసం ప్రాణత్యాగం పొట్టి శ్రీరాములు ఆర్యవైశ్యుడేనని గుర్తు చేశారు.

## పల్నాడు జిల్లాలో విషాదం

### పిడుగుల శబ్దానికి ఇద్దరు మృతి

పల్నాడు, సెప్టెంబర్ 13 (వార్త వేదిక సూర్య):

పల్నాడు జిల్లాల్లో విషాదం చోటు చేసుకుంది. నరసరావుపేటలో రాత్రి పిడుగులతో కూడిన వర్షం కురిసింది. పిడుగుల శబ్దానికి రెండు గ్రామాల్లో ఇద్దరు వ్యక్తులు మరణించారు. పెట్లూరివారిపాలెంలో తల్లపనేని నాగమ్మ 63 పిడుగు శబ్దానికి గుండె ఆగి మరణించారు. అదేవిధంగా లక్ష్మీపురంలో మేకల వెంకాయమ్మ 60 అనే మరో మహిళ సైతం గుండెపోటుతో మరణించారు. భారీ పిడుగుల శబ్దానికి వీరు ఉలిక్కిపడి మరణించారని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే అల్పపీడనం ప్రభావంతో ఏపీలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రెండు మూడు రోజులుగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ప్రతిరోజు వర్షం పడుతోంది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు సూచిస్తున్నారు. పిడుగులు పడే అవకాశం ఉండటంతో అవసరం అయితే తప్ప బయటకు వెళ్లకూడదని హెచ్చరిస్తున్నారు. వర్షం పడే సమయంలో చెట్ల కింద ఉండవద్దని చెబుతున్నారు.

# కాంగ్రెస్‌లోనే కొనసాగుతాం



వరంగల్, (వార్త వేదిక సూర్య):

మంత్రివర్గం నుంచి బర్తరఫ్ తర్వాత, వరంగల్‌లో తొలిసారి కొండా సురేఖ, కొండా మురళి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఎలాంటి తప్పులు చేయకుండా మంత్రి బాధ్యతలు నిర్వర్తించానన్నారు. మంత్రి పదవి నుంచి తొలగించినందుకు బాధ లేదని, కానీ అకారణంగా పదవి నుంచి తొలగించారని బాధ ఉందని అన్నారు. మంత్రి పదవి నుంచి తొలగించిన అనంతరం అల్లర్లు చేయాలని కొందరు ఫోన్ చేశారని.. కానీ తాను వారిని వారించానని తెలిపారు. అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉండాలని కార్యకర్తలకు చెప్పానని, అండగా ఉన్నందుకు వారికి ధన్యవాదాలని చెప్పారు. ప్రస్తుతం అవకాశవాద రాజకీయాలు ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి పదవి పోయిందని ఇంట్లో కూర్చోబోమని, ప్రజల్లోనే ఉంటామని, మున్సిపల్ ఎన్నికల్లో అన్నీ సీట్లు గెలుస్తామని సురేఖ స్పష్టం చేశారు. ఎవరు ఎంత ప్రయత్నం చేసినా వరంగల్ ఈస్ట్ నుంచి తనకే టికెట్ వస్తుందని కొండా సురేఖ ధీమా వ్యక్తం చేశారు. మళ్లీ ప్రభుత్వంలోకి వస్తామని, తాను మరోసారి మంత్రి పదవి చేపడతానన్నారు. నాడు వరంగల్ ఈస్ట్‌లో తాము గెలిచినందునే ప్రజలు ప్రశాంత జీవితం గడిపారని, కొండా మురళి ఉన్నారనే ధైర్యంతో వరంగల్ ఈస్ట్ ప్రజలు ఉండేవారన్నారు. అక్కడ నుంచి పరకాల వస్తే ప్రజలు ఆదరించారన్నారు. అంతకు ముందు మాట్లాడిన కొండా మురళి తాము కాంగ్రెస్‌లోనే కొనసాగుతామన్నారు. ఇటీవల ఘటనపై సురేఖను సారీ చెప్పమన్నారని, పదవి ఉంటే ఉండనీ, పోతే పోనీ అని సారీ చెప్పలేదన్నారు. కృతజ్ఞత తమ రక్తంలో, కుటుంబంలో ఉందన్నారు. రాహుల్‌గాంధీని ప్రధాని మంత్రిని చేయడమే తమ లక్ష్యమన్నారు. కొండా సురేఖను సారీ చెప్పమన్నారు. పదవి ఉంటే ఉండని, పోతే పోనని చెప్పలేదు. కొండా సురేఖ గెలుపులో రాహుల్‌గాంధీ పాత్ర ఉంది. రాహుల్‌గాంధీని ప్రధాన మంత్రిగా చేయడమే కొండా మురళి, సురేఖ లక్ష్యం అన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు శుభవార్త



హైదరాబాద్, సెప్టెంబర్13 (వార్త వేదిక సూర్య):

ఇందిరమ్మ టవర్స్ గృహాల లక్కీ డ్రాలో ఎంపికైన అభ్యర్థుల్లో ఇప్పటివరకు 6,660 మంది అభ్యర్థుల క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయిందని తెలంగాణ హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్, హౌసింగ్ కమిషనర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మిగిలిన అభ్యర్థుల క్షేత్రస్థాయి పరిశీలనను కూడా ఈ వారంలోనే పూర్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులుగా నిర్ధారించబడిన లబ్ధిదారులకు ఈ వారంలోనే అధికారిక కేటాయింపు పత్రాలు జారీ చేస్తామని తెలిపారు. లక్కీ డ్రాలో ఎంపికైన అభ్యర్థులు తమకు ఇల్లు కేటాయించబడుతుందా లేదా అనే ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. క్షేత్రస్థాయి పరిశీలన, అర్హత నిర్ధారణ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియను ఆసరాగా చేసుకుని కొందరు బ్రోకర్లు, మధ్యవర్తులు ఇల్లు మంజూరు చేయిస్తామని లేదా అధికారులతో మాట్లాడి సహాయం చేస్తామని చెబుతూ అమాయక లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని గౌతమ్ తెలిపారు. గృహాల కేటాయింపు ప్రక్రియలో బ్రోకర్లు, మధ్యవర్తులు లేదా ఇతర వ్యక్తులకు ఎలాంటి పాత్ర లేదు. లబ్ధిదారులు ఎవరికీ లంచం, కమీషన్ లేదా ఇతర రూపంలో డబ్బులు చెల్లించవద్దు. గృహాల కేటాయింపు పూర్తిగా ప్రభుత్వ నిబంధనలు, నిర్దేశించిన అర్హతలు, అధికారిక ప్రక్రియ ఆధారంగానే జరుగుతుంది. అని వి.పి. గౌతమ్ స్పష్టం చేశారు.

గృహానికి సంబంధించిన మొదటి విడత మొత్తాన్ని చెల్లించాల్సిన అధికారిక బ్యాంకు ఖాతా వివరాలు, చెల్లించాల్సిన మొత్తం, చెల్లింపు గడువు, ఇతర సూచనలను కేటాయింపు పత్రంతోపాటే అధికారికంగా తెలియజేస్తామని గౌతమ్ పేర్కొన్నారు. కేటాయింపు పత్రంలో పేర్కొన్న అధికారిక బ్యాంకు ఖాతాకు మాత్రమే నిర్ణీత మొత్తాన్ని చెల్లించాలని సూచించారు. ఇతర వ్యక్తులు తెలిపే ఖాతాలకు లేదా వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బులు జమ చేయవద్దని ఆయన హెచ్చరించారు. ఇల్లు మంజూరు చేయిస్తామని ఎవరైనా డబ్బులు అడిగినా లేదా అనధికారిక ఖాతాలకు చెల్లించాలని కోరినా వెంటనే తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఇటువంటి అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లబ్ధిదారులు గృహాల కేటాయింపు, క్షేత్రస్థాయి పరిశీలన, కేటాయింపు పత్రాలు, మొదటి విడత చెల్లింపు తదితర అధికారిక సమాచారం కోసం తెలంగాణ హౌసింగ్ బోర్డు వెబ్‌సైట్ tghb.telangana.gov.inను సందర్శించవచ్చు. కాల్ సెంటర్ నంబరు 040-24603572ను కూడా సంప్రదించవచ్చు. తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారికంగా జారీ చేసే ప్రకటనలు, కేటాయింపు పత్రాలు, సంబంధిత అధికారుల సూచనలను మాత్రమే విశ్వసించాలని కమిషనర్ గౌతమ్ లబ్ధిదారులకు విజ్ఞప్తి చేశారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీలో ముమ్మరంగా వర్షపు నీటి తొలగింపు పనులు

- 12, 13, 14 ,18 వార్డుల్లో స్వయంగా పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్
- క్షేత్రస్థాయిలో రోడ్లు, ఇండ్లలోకి వచ్చిన నీటిని డ్రైనేజీలోకి మళ్ళించే పనుల పూర్తి



చౌటుప్పల్, సెప్టెంబర్ 13 (వార్తా వేదిక సూర్య):

చౌటుప్పల్ పరిధిలో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి రోడ్లపైకి, పలు కాలనీలలోని ఇండ్లలోకి వర్షపు నీరు చేరింది. సమాచారం అందుకున్న వెంటనే మున్సిపల్ చైర్మన్ మొగుదల పావని రమేష్ గౌడ్ వెంటనే స్పందించి, మున్సిపల్ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలోకి దిగి నివారణ పనులను స్వయంగా కాలనీలోకి వెళ్లి వర్షపు నీరు తో మునిగిన ఇండ్లను పలు కాలనీ లను పర్యవేక్షించారు. వర్షపు నీటి తీవ్రత ఎక్కువగా ఉన్న 12వ, 13వ మరియు 14వ 18వ వార్డులలో వార్డు కౌన్సిలర్లు, కాలనీవాసులతో కలిసి పర్యటించి పరిస్థితిని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ సిబ్బంది యంత్రాంగాన్ని అక్కడికి తరలించి, కాలనీలు మరియు రోడ్లపై నిలిచిన నీటిని డ్రైనేజీ వ్యవస్థ ద్వారా త్వరితగతిన మళ్ళించే విధంగా పనులను వేగవంతం చేసి వర్షం నీటిని దిగువ ప్రాంతానికి వెళ్లే విధంగా చర్యలు తీసుకున్నారు. మళ్లీ వర్షాలు పడితే వెంటనే చర్యలు తీసుకునేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండే విధంగా ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ కాలనీలో నీరు చేరితే వెంటనే మున్సిపల్ అధికారులకు లేదా తమకు నేరుగా ఫోను ద్వారా సమాచారం అందించాలని ఆమె తెలిపారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సూచనల మేరకు చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆమె తెలిపారు. సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం కృషి చేస్తానని ఆమె అన్నారు.









# రంగారెడ్డి



## శివమొబైల్స్ ఆధ్వర్యంలో 222 మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

గాగిల్లాపూర్, వార్త వేదిక సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 13:

పర్యావరణ పరిరక్షణలో భాగంగా శివమొబైల్స్ యజమాని శ్రీకాంత్ ఆధ్వర్యంలో 222 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలు మట్టి విగ్రహాలను వినియోగించి పర్యావరణాన్ని పరిరక్షించాలని నిర్వాహకులు కోరారు. మట్టి గణపతులు మన సంస్కృతి మన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో శివమొబైల్స్ అధినేత, విగ్రహ దాత శ్రీకాంత్, జై శ్రీ సిద్ధ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు చెన్నం శెట్టి జయసారథి, సంతోష్ కుమార్, రమణ, ఎల్ఐసీ శ్రీనివాస్, మన్యం తదితరులు పాల్గొన్నారు.

## సహజసిద్ధ పసుపుతో 'గణపయ్య' తయారీ

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 13 ( వార్త వేదిక సూర్య ) :



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ఆదర్శ కాలనీలో ఏర్వ గాయత్రి ఆధ్వర్యంలో సహజసిద్ధమైన పసుపుతో గణపతి విగ్రహాన్ని రూపుదిద్దారు. రసాయన రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల పర్యావరణానికి కలిగే హానిపై ప్రజల్లో అవగాహన పెంచేందుకే ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ?చవితి రోజున ఈ పసుపు గణపతికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పర్యావరణానికి ఎలాంటి హానీ తలపెట్టని విధంగా పండుగలు జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ సహజసిద్ధ లేదా మట్టి ప్రతిమలనే పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ఈ సందర్భంగా కోరారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : సోమ శ్రీనివాస్ గుప్త

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 13 ( వార్త వేదిక సూర్య) :



వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ లక్ష్యంగా జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో బాబుల్ రెడ్డి నగర్‌లో ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ మాజీ వార్డు సభ్యులు సోమ శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాలను ఉపయో గించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చని తెలిపారు. ప్రజలు పర్యావరణహితమైన మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాళిదాస్, రవి ముదిరాజ్, రాయుడు, జీహెచ్ఎంసీ సిబ్బందితో పాటు స్థానికులు జయ ప్రకాష్, హేమలత, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులనే పూజిద్దాం.. జల వనరులను పరిరక్షిద్దాం

### మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక

సికింద్రాబాద్, సెప్టెంబర్ 13(వార్త వేదిక సూర్య)



మట్టి గణపతులనే పూజిద్దాం.. జల వనరులను పరిరక్షిద్దామని మోండా డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. ఆదివారం జిహెచ్ఎంసి అధ్వర్యంలో నిర్వహించిన మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొంతం దీపిక మాట్లాడుతూ..భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో మట్టి వినాయక విగ్రహాలకు ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. పూర్వకాలం నుంచి మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా భక్తి, సంప్రదాయాలను కొనసాగించడంతో పాటు పర్యావరణాన్ని కూడా కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుతం రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వంటి పదార్థాలతో తయారు చేస్తున్న విగ్రహాల వల్ల నిమజ్జనం సమయంలో నీటి వనరులపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. చెరువులు, కుంటలు, నదులు, ఇతర జల వనరులు కలుషితం కాకుండా ఉండాల ంటే ప్రతి ఒక్కరూ పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే ప్రతిష్ఠిం చేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు ఉన్నారు.

# ఆరాంఘర్ శ్రీ రాందేవ్ బాబా ఆలయంలో ఘనంగా జన్మోత్సవ వేడుకలు

### - పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 13 ( వార్త వేదిక సూర్య ) :

ఆరాంఘర్‌లోని శ్రీ రాందేవ్ బాబా ఆలయంలో శ్రీ రాందేవ్ బాబా (రాందేవ్ పీర్) జన్మోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆలయానికి విచ్చేసిన కార్తీక్ రెడ్డికి దేవాలయం ఈవో రమాదేవితో పాటు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పట్లోళ్ల కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ... 14వ శతాబ్దానికి చెందిన శ్రీ రాందేవ్ బాబా సమాజంలో కుల వివక్షను నివారించి, పేదల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప ఆధ్యాత్మిక సాధువు అని కొనియాడారు. హిందువులు శ్రీకృష్ణుడి అవతారంగా, ముస్లింలు 'రామ్‌షా పీర్'గా పూజించే బాబా... కులమతాలకు అతీతంగా మానవత్వాన్ని, సమతా భావాన్ని చాటారని అన్నారు. బాబా దివ్య ఆశీస్సులతో రాజేంద్ర నగర్ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసం తో షాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో



కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్. వెంకటేష్, గుమ్మడి కుమార్, సీనియర్ నాయకులు నోముల రాము యాదవ్, అక్యాం రాఘవేందర్ యాదవ్, రాజేష్ యాదవ్, మైసిరెడ్డి, ఎస్. అశోక్ కుమార్, రామస్వామి, ప్రవీణ్, చిరంజీవి, రవీందర్ యాదవ్, వినోద్, శేఖర్,?అలాగే ఆలయ కమిటీ సభ్యులు శ్యామ్‌సుందర్ గీల్డా, కమల్ జాజు, ధరం భాయ్, శ్యామ్‌సుందర్ అగర్వాల్, శ్యామ్ ప్రధాన్ మరియు బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మట్టి గణపతులను పూజిద్దాం-పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

### గణపతి ఉత్సవాలలో ప్లాస్టిక్కు వాడకూడదు

### మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్

మంథని, సెప్టెంబర్ -13 ( వార్త వేదిక సూర్య )

మంథని పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ తో కలసి ఆదివారం పంపిణి చేసారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ మట్టి గణపతిని పూజిద్దాం-పర్యావరణాన్ని రక్షిద్దాం అనే నినాదం తో ప్రజలకు పిలుపునిచ్చారు. వినాయక చవితి ఉత్సవాలను పర్యావరణహితంగా నిర్వహించాలని, మట్టి గణపతి విగ్రహాలను ఉపయోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. గణపతి ఉత్సవాల్లో ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ ప్లేట్లు తదితర ప్లాస్టిక్ వస్తువులను వినియోగించకుండా పర్యావరణహిత వస్తువులను ఉపయోగించాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం కలగడంతో పాటు ప్రజల ఆరోగ్యంపై



కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్లాస్టిక్ రహిత మంథనిగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి , పాలకవర్గ సభ్యులు కుర్ర లింగయ్య, ఎల్లేంకి వంశీధర్, నాయకులు సమ్మయ్య,అనంద్, రాజు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జీకేఎస్‌కే మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో వైభవంగా తైక్వాండో, కర్రసాము బెల్ట్ ప్రమోషన్ పరీక్షలు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 13 ( వార్త వేదిక సూర్య ) :

శారదానగర్ కమ్యూనిటీ హాల్‌లోని జీకేఎస్‌కే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ప్రాంగణంలో ఆదివారం (సెప్టెంబర్ 13) తైక్వాండో, కర్రసాము విభాగాల విద్యార్థులకు బెల్ట్ ప్రమోషన్ పరీక్షలు విజయవంతంగా ముగిసాయి.

?ఈ పరీక్షలను కేవీకే మార్షల్ ఆర్ట్స్ అకాడమీకి చెందిన మాస్టర్ ఉదయ్ కిరణ్, మాస్టర్ సూర్య తేజ (బబ్లూ మాస్టర్) నిర్వహించగా, జీకేఎస్‌కే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సమన్వయ కర్తలుగా వ్యవహరించారు.తైక్వాండో, కర్రసాము విభాగాల నుంచి సుమారు 40 నుండి 50 మంది విద్యార్థులు ఈ బెల్ట్ పరీక్షలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ క్రీడా నైపుణ్యాలు, శారీరక దృఢత్వం, క్రమశిక్షణతో కూడిన మెళకువలను ప్రదర్శించి ఆహూతులను ఆకట్టుకున్నారు. పాల్గొన్న విద్యార్థులందరూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పరీక్షల్లో ఉత్తీర్ణు లయ్యారు. కార్యక్రమానికి భారీ సంఖ్యలో హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు.. పిల్లల్లో క్రీడా స్ఫూర్తిని, క్రమశిక్షణను పెంపొందిస్తున్న అకాడమీ యాజమాన్యానికి, శిక్షకులకు ప్రత్యేక



అభినందనలు తెలిపారు. పిల్లల నైపుణ్యాలను వెలికితీసేందుకు ఇటువంటి వేదికలను కల్పిస్తున్నందుకు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ?ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. విజయం సాధించిన విద్యార్థులను అభినందించడమే కాకుండా, భవిష్యత్తులో కూడా ఇదే విధమైన అంకితభావం, పట్టుదలతో సాధన చేసి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

## గోదావరి వంతెన పనుల వద్ద 30 వేల స్టీల్ రాడ్లు మాయం

### సబ్ ఇన్స్పెక్టర్ సందీప్ కుమార్

మంథని, సెప్టెంబర్ -13 ( వార్త వేదిక సూర్య )

మంథని మండలం పోతారం గ్రామ శివారులో గోదావరి నదిపై కొనసాగుతున్న వంతెన నిర్మాణ పనుల వద్ద ఉంచిన సుమారు ఐదు క్వింటాళ్ల స్టీల్ రాడ్లు కనిపించకుండా పోయిన ఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. వీటి విలువ సుమారు రూ.30 వేలు ఉంటుందని సంబంధితులు తెలిపారు.

బుర్ర శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. వంతెన నిర్మాణానికి తీసుకొచ్చిన స్టీల్ రాడ్లు కనిపించడం లేదని మధ్యాహ్నం 12 గంటల సమయంలో సైట్ భద్రతా సిబ్బంది ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దీంతో ఆయన వెంటనే అక్కడికి చేరుకుని పరిశీలించారు.

స్టీల్ రాడ్లు మాయమైన ఘటనలో అనిల్ అనే వ్యక్తి ప్రమేయం ఉండవచ్చనే అనుమానం వ్యక్తమైందని శ్రీనివాస్ తెలిపారు. అయితే దీనిపై అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉందని పేర్కొంటూ, ఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని అధికారులను కోరారు. మాయమైన స్టీల్ రాడ్లను గుర్తించి రికవరీ చేయడంతో పాటు, బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని బుర్ర శ్రీనివాస్ పిర్యాదులో పేర్కొన్నట్లుగా ఎస్ఐ సందీఫ్ కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు.

# రవీందర్ మరణం పార్టీకీ సంఘానికి తీరని లోటు




### టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు నాగేల్లి

రామగిరి,సెప్టెంబర్ 13 ( వార్త వేదిక సూర్య )

టీబీజీకేఎస్ కేంద్ర ఉపాధ్యక్షులు, మందమర్రి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జె.రవీందర్ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించారు.తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రామగుండం 3 ఎ ఎపిఏ ఆధ్వర్యంలో స్థానిక బుద్దె సత్యనారాయణ భవన్ లో నిర్వహించిన జె.రవీందర్ సంతాప సభకు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఏరియా ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య హాజరై,ఆయన చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించి,మౌనం పాటించడం జరిగింది.అనంతరం టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య మాట్లాడుతూ రవీందర్ మరణం బిఆర్ఎస్ సంఘానికి తీరని లోటు అని,ఉద్యమ కాలం నుండి టిఆర్ఎస్ లో పనిచేస్తూ అక్కడ ఎమ్మెల్యేల గెలుపులో కీలకపాత్ర పోషించడం జరిగింది. యూనియన్ గెలుపులో అతని కృషి ఎంతో ఉన్నది.ఇలాంటి వ్యక్తిని కోల్పోవడం బాధాకరం అని రవీందర్ కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆ భగవంతున్ని కోరుకుంటూన్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈసంపల్లి రమేష్,కేంద్ర కమిటీ నాయకులు గట్టు శ్రీనివాస్,పాశం శ్రీనివాస్ రెడ్డి,ఏ ఎల్ పి ఫిట్ సెక్రటరీ వివి గౌడ్,బుద్దే ఉదయ్,అల్లం తిరుపతి,దాసరి మల్లేష్,శ్రీకాంతారావు, పూసాల శేఖర్,పెరిక రమేష్,వీరగోని సంతోష్,మాదాసు చంద్రయ్య, రాఘవరెడ్డి, సురేష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం - కోట కదరారాజు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 13(వార్త వేదిక సూర్య)

బౌద్ధనగర్ డివిజన్ నల్ల పోచమ్మ ఆలయంలో కోట కదరా రాజు అధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కదరా రాజు మాట్లాడుతూ..భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో మట్టి వినాయక విగ్రహాలకు ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. పూర్వకాలం నుంచి మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా భక్తి, సంప్రదాయాలను కొనసాగించడంతో పాటు పర్యావరణాన్ని కూడా కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం యాదవ్, సురేందర్, అనురాధ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడిని మట్టి ప్రతిమతో పూజించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి : తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 13 (వార్త వేదిక సూర్య) :



రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్ దేవ్‌పల్లి డివిజన్ బీజేపీ కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ప్రకృతిని పూజించడం సనాతన ధర్మ సంప్రదాయమని అన్నారు. పంచభూతాల్లో ఒకటైన భూమి నుంచి లభించే మట్టితో తయారు చేసిన గణపతి ప్రతిమలను పూజించడం ద్వారా ప్రకృతి పరిరక్షణకు తోడ్పడవచ్చని తెలిపారు. మట్టి గణపతుల వినియోగంతో నిమజ్జనం సమయంలో నీటి కాలుష్యాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు.

ముక్కోటి దేవతల్లో తొలిపూజ అందుకునే గణనాథుడిని మట్టి ప్రతిమతో పూజించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు ఆడికే జనార్ధన్, శ్రీకాంత్ రెడ్డి, సంతు గౌడ్, రామారావు, ప్రభుదాస్, రమేష్ రెడ్డి, సురేష్, రాంబాబు, శేఖర్, మహమ్మద్, శంకర్ రెడ్డి, మాణిక్ రాజు పాల్గొన్నారు.

## మట్టిలోనే కలిసిపోవడం వల్ల పర్యావరణానికి మేలు

### ధి సిటీజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 13 ( వార్త వేదిక సూర్య ) :



పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక ప్రతిమలను పూజించడం ఎంతో విశిష్టమైనదని ధి సిటీజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు, ప్రధాన కార్యదర్శి ఆరిఫ్ మహమ్మద్ తెలిపారు.

పురాణాల ప్రకారం పార్వతీదేవి మేనినలుగుతో మట్టి వినాయకుడి ప్రతిమను తయారు చేసి ప్రాణప్రతిష్ఠ చేసినట్లు పేర్కొన్నారు. మట్టితో తయారైన వినాయక ప్రతిమలను పూజించడం ద్వారా ఆధ్యాత్మిక ఫలితాలు లభించడంతో పాటు, నిమజ్జనం అనంతరం మట్టిలోనే కలిసిపోవడం వల్ల పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. ప్రతి శుభకార్యానికి ముందుగా విఘ్నేశ్వరుడిని పూజించడం ఆనవాయితీగా వస్తోందని పేర్కొన్నారు. ధి సిటీజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు బొమ్ము ఉపేంద్రనాథ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను వితరణ చేయగా, స్థానికులు ప్రతిమలను స్వీకరించి పూజల కోసం తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర కాలనీ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు కోటేశ్వరరావు, విశ్వనాథ్ రెడ్డి, శ్రీనివాసన్, జగదీశ్, సుజాత, పారిజాతం, అనిత పాల్గొన్నారు.

## బిసి సమీక్ష సమావేశంలో పాల్గొన్న జాతీయ చేనేత అధ్యక్షులు - డాక్టర్ చిక్క దేవదాసు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 13(వార్త వేదిక సూర్య)




హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లోని బిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాతీయ చేనేత అధ్యక్షులు డాక్టర్ చిక్క దేవదాసు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. బిసి వర్గాల అభివృద్ధికి ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు బీసీ యువతకు విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను మరింతగా అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా బీసీల అభ్యున్నతికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. బీసీ వర్గాల సమస్యల పరిష్కారానికి అందరి సహకారం అవసరమని, ఐక్యంగా ముందుకు సాగితే మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఎస్ రిటైర్డ్ టి.చిరంజీవులు, బాలగొని బాలరాజు గౌడ్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాజీ స్పీకర్ మధుసూదనా చారి, తెలంగాణ విఠల్, కటకం నర్సింగరావు, గుజ్జ సత్యం పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 117
సోమవారం
14 సెప్టెంబర్ 2026

# తల్లిదండ్రుల సేవతోనే గణాధిపత్యం సాధించిన వినాయకుడు!



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 13 ( వార్త వేదిక సూర్య ) :**
మాతా పార్వతీదేవి తన నలుగు పిండితో రూపు దిద్దుకున్న బాలుడికి ప్రాణముపోసి, తన స్నాన గృహానికి ద్వారపాలకుడిగా ఉంచింది. తల్లి ఆజ్ఞను శిరసావహించి, పరమశివుడిని సైతం అడ్డుకున్న ఆ దృఢ సంకల్పమే వినాయకుని తొలి శౌర్యానికి నిదర్శనం. ఆగ్రహించిన శివుడు త్రిశూలంతో బాలుడి శిరచ్ఛేదం చేయగా, పార్వతి విలాపంతో ఉత్తర దిశగా నిద్రించిన గజాసురుని శిరస్సును తెప్పించి, అమరత్వాన్ని, పునర్జన్మను ప్రసాదించారు. ఆదర్శవంతమైన పితృభక్తితోనే సకల గణాలకు ఆధిపత్యం! దేవతలందరికీ నాయకుడిని ఎన్నుకునే పోటీలో, "ముల్లోకాలను మొదట ఎవరు చుట్టి వస్తే వారే విజేత" అని శివుడు ప్రకటించాడు. కుమారస్వామి తన నెమలి వాహనంపై విశ్వమంతటా పరుగు తీస్తే, వినాయకుడు తన బుద్ధిబలంతో తల్లిదండ్రులైన శివపార్వతులే సర్వలోక స్వరూపాలని గుర్తించాడు. వారి చుట్టూ భక్తితో ప్రదక్షిణం చేసి, "తల్లిదండ్రులను పూజించడమే అత్యుత్తమ ధర్మం" అనే దివ్య సందేశాన్ని లోకానికి చాటి, 'గణాధిపతి'గా పట్టాభిషేకం పొందాడు. ఏకదంతంగా మారి చరిత్ర సృష్టించిన గణనాథుడు వినాయకుడి ఏకదంత రూపం వెనుక అపారమైన త్యాగం మరియు ధర్మనిష్ఠ దాగి ఉన్నాయి. శివాజ్ఞను గౌరవిస్తూ పరశు రాముని ఆయుధాన్ని తన దంతంతో స్వీకరించి, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం ఒక ఎత్తైతే... వేద వ్యాసుడు చెప్పే మహాభారతాన్ని ఆగకుండా రాయడానికి తన దంతాన్ని విరిచి కలంగా మార్చడం మరొక ఎత్తు. ఈ ఘట్టం జ్ఞానం కోసం చేసే త్యాగం ఎంత గొప్పదో నిరూపిస్తుంది. మూషిక వాహనంపై వెళు తున్న వినాయకుని రూపం చూసి చంద్రుడు అహంకారంతో నవ్వగా, ఆ అహంకారాన్ని అణచేందుకు "చవితి నాడు నిన్ను చూసినవారు నీలాపనిందలకు గురవుతారు" అని గణపతి శపించాడు. చంద్రుడు తన తప్పు తెలుసుకుని క్షమాపణ వేడగా, వినాయక చవితి నాడు కథ విని అక్షతలు ధరిస్తే ఆ శాపం నుండి ముక్తి లభిస్తుందని అభయమిచ్చాడు. భాద్రపద శుక్ల చతుర్థి నాడు ఆరంభమయ్యే ఈ పండుగ పర్యావరణ పరిరక్షణకు, సామూహిక వికాసానికి వేదిక. మట్టి గణపతులను ప్రతిష్ఠించి, 21 రకాల పత్రులతో పూజించి, నైవేద్యాలు సమర్పించడం ద్వారా సమస్త విఘ్నాలు తొలగి విజయం సిద్ధించాలని కోరు కుంటారు. దేవుని నిమజ్జనంతో పండుగను ఘనంగా ముగిస్తారు.

## నల్లగొండ





## రాష్ట్ర ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు

### బిఆర్ఎస్ నాయకులు - మంద జగన్

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 13(వార్త వేదిక సూర్య)**
తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరియు పరిసర ప్రాంతాల ప్రజలందరికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, సికింద్రాబాద్ ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటి సంక్షేమ అధ్యక్షులు మంద జగన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ.. శ్రీ గణేశుని ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో ఎదురయ్యే ఆటంకాలు తొలగి, ప్రతి ఒక్కరూ చేపట్టిన పనుల్లో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తు..విద్యార్థులకు జ్ఞానం, యువతకు మంచి అవకాశాలు, రైతులకు సమృద్ధి, ప్రతి కుటుంబానికి సంతోషం కలగాలని ప్రార్థిస్తున్నాను.

## యూవజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు పంపిణి

### యూత్ మండల అధ్యక్షులు శ్రీకాంత్

**మంథని, సెప్టెంబర్ -13 ( వార్త వేదిక సూర్య )**
తెలంగాణ రాష్ట్ర ఐటి ఒ పరిశ్రమలు,శాసనసభ వ్యవహారల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు ఆదేశాల మేరకు ఆదివారం యూవజన కాంగ్రెస్ మండల్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు మంథని అంబేద్కర్ చౌరస్తా లో పంపిణి చేసారు. ఈ సందర్బంగా నాయకులు మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్,యూవజన కాంగ్రెస్ మంథని మండల్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్,పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికారప్రతినిధి సెగ్గం రాజేష్,ఎస్సి సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం మాట్లడుతూ... నేడు వినాయక చవితి దినోత్సవ సందర్బంగా ఆదివారం భక్తులకు మట్టి విగ్రహలు ఇవ్వడం చాలా సంతోషమని ఇలాంటి విగ్రహలు ఇవ్వటం వలన పొల్యూషన్ తగ్గుతుందని పి ఓ పి తయారీ విగ్రహాల వలన అనేక వ్యాధులు వస్తున్నాయని క్యాన్సర్ వ్యాధి బారిన పడుతున్నరాని తెలిపారు. ఆ భగవంతుని ఆశీస్సులతో మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ శ్రీను బాబు దేశంలోనే తెలంగాణ రాష్ట్రన్ని అభివృద్ధి బాటలో ముందుంచాలని, మంథని నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేయాలనీ ఆ దేవుని ఆశీస్సులతో రాబోయే ఎలక్షన్లో ప్రతిసారి





గెలిచి ఈ రాష్ట్రానికి సీఎం కావాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి ,కౌన్సిలర్లు,గ్రామ సర్పంచ్లు,గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, అన్ని విభాగల నాయకులు, తదితరులు పాల్గొన్నారు



## రామగిరి మండల బీజేవైఎం అధ్యక్షునిగా మైదాం సందీప్

**రామగిరి,సెప్టెంబర్ -13 ( వార్త వేదిక సూర్య )**
రామగిరి మండల బీజేవైఎం అధ్యక్షునిగా ఆదివారం పేట్ గ్రామానికి చెందిన మైదాం సందీప్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు,బీజేపీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి,రామగిరి మండల బీజేపీ అధ్యక్షులు కొండు లక్ష్మణ్ కలిసి నూతన అధ్యక్షుడు మైదాం సందీప్‌కు నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నూతన బీజేవైఎం మండల అధ్యక్షుడు మైదాం సందీప్ మాట్లాడుతూ....తన నియామకానికి సహకరించిన మంథని నియోజకవర్గ ఇంచార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి కి,రామగిరి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ కు, ప్రధాన కార్యదర్శి తొట్ల రాజు,ఉపాధ్యక్షుడు నాంసాని మహేష్లకు తనకు సహకరించిన తోటి నాయకులు, కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.
బీజేవైఎం బలోపేతానికి,యువత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రానున్న ఎన్నికల్లో మంథనిలో బిజెపి జెండా ఎగరవేస్తామని సందీప్ తెలిపారు.

## సెప్టెంబర్ 16 నాడు నల్లగొండలో జరిగే సామూహిక నిరసన దీక్షను జయప్రదం చేయండి

### సిఐటియు మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత

**నాంపల్లి సెప్టెంబర్ 13(వార్త వేదిక సూర్య)**



నల్గొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలో జిపి సమావేశంలో పాల్గొని సీఐటీయూ మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కొచ్చి రెండు సంవత్సరాల పూర్తి అవుతున్న కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా నిర్బంధాన్ని ఉపయోగిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు కార్మికులకు ఫిక్స్ వేత్తనాలు ఇస్తామంటూ ఎన్నికల మేనిఫెస్టో పెట్టి ఇప్పుడు దాన్ని విస్తరించి పరిపాలన కొనసాగిస్తూ ఉన్నారు . ఇందిరమ్మ రాజ్యమని చెప్తూనే మహిళలని చూడకుండా ఆశ వర్కర్లపై అంగన్వాడి టీచర్లపై పంచాయతీ కార్మికులపై అక్రమ అరెస్టులు చేస్తూ నిర్బంధాన్ని ఉపయోగిస్తూ ధర్నా చౌక్ దగ్గర ధర్నాకి పర్మిషన్ ఇవ్వకుండా ధర్నా ఆందోళన సందర్భంలో ఆందోళన కార్యక్రమాల సందర్భంలో నాయకుల్ని కార్మికుల్ని భయభ్రాంతులకు గురిచేస్తూ ముందస్తు అరెస్టులంటూ ఇంటి దగ్గరికి వచ్చి అరెస్టులు చేయడం హైదరాబాద్ ధర్నాకు వెళ్లిన ఆశ వర్కర్లని అంగన్వాడి టీచర్ని లాటి చార్జి చేయడం గాయపరచడం దుర్మార్గమైన చర్య రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా ఖండించారు
కార్మికులపై ఇలాగే అరెస్టులు లాఠీచార్జులు కొనసాగిస్తే రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆమె అన్నారు అక్రమ అరెస్టులకి చార్జికి నిరసనగా జిల్లా కేంద్రంలో సామూహిక నిరసన దీక్ష సెప్టెంబర్ 16న ఉంటుందని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు లిఈ కార్యక్రమంలో సిఐటియు మండల కో కన్వీనర్ రేవెల్లి యాదయ్య గ్రామ కన్వీనర్ వంగూరు యాదయ్య జిపి కార్మికులు మరియమ్మ రాములమ్మ ఈరమ్మ నాగమ్మ చంద్రమ్మ సులోచన రవితేజ తదితరులు పాల్గొన్నారు

## 22/Aలో ఉన్నటువంటి పలు కాలనీలా ప్లాట్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తొలగిస్తానని హామీ ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 13(వార్త వేదిక సూర్య)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 22/A లో ఉన్నటువంటి పలు కాలనీలా ప్లాట్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తొలగిస్తానని హామీ ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ . కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్‌ని ఈరోజు చిత్తరమ్మ దేవి ఆలయ ప్రాంగణంలో నియోజకవర్గంలోని పలు కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వారి స్థలాలను 22/ఢ ప్రొహిబిటెడ్ జాబితాలో చేర్చిన విషయాన్ని మాజీ ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకోవచ్చారు... అదేవిధంగా కాలనీలలో నెలకొన్న అంతర్గత రోడ్లు డ్రైనేజీ మరియు కమ్యూనిటీ హాల్ లో నిర్మాణాన్ని చేపట్టాలని వారికి వినతి పత్రాలు అందజేశారు .. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం 22 /a ప్రొహిబిటెడ్ జాబితాలో కొన్ని వేల ఎకరాల భూములను మరియు ప్లాట్లను చేర్చి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని ఆ జాబితా నుండి మీ యొక్క ప్లాట్లను తొలగించేందుకు తక్షణమే రెవెన్యూ శాఖ మంత్రి పొగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి దృష్టికి తీసుకుపోతానని అదేవిధంగా జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు గారి దృష్టికి తీసుకెళ్లి వారి యొక్క ప్లాట్లను ఆ జాబితా నుండి తొలగించేందుకు కృషి చేస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. అదేవిధంగా వినాయక చవితి సందర్భంగా పలువురు వినాయక పూజ కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ గారిని ఈరోజు చిత్తరమ్మ దేవి ఆలయ ప్రాంగణంలో నియోజకవర్గంలోని పలు కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వారి యొక్క స్థలాలను 22/ఢ ప్రొహిబిటెడ్ జాబితాలో చేర్చిన విషయాన్ని మాజీ ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకోవచ్చారు. అదేవిధంగా కాలనీలలో నెలకొన్న అంతర్గత రోడ్లు డ్రైనేజీ మరియు కమ్యూనిటీ హాల్ లో నిర్మాణాన్ని చేపట్టాలని వారికి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ గత ప్రభుత్వం 22 /a ప్రొహిబిటెడ్ జాబితాలో కొన్ని వేల ఎకరాల భూములను మరియు ప్లాట్లను చేర్చి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని ఆ జాబితా నుండి మీ యొక్క ప్లాట్లను తొలగించేందుకు తక్షణమే రెవెన్యూ శాఖ మంత్రి పొగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి దృష్టికి తీసుకుపోతానని అదేవిధంగా జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు గారి దృష్టికి తీసుకెళ్లి వారి యొక్క ప్లాట్లను ఆ జాబితా నుండి తొలగించేందుకు కృషి చేస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. అదేవిధంగా వినాయక చవితి సందర్భంగా పలువురు వినాయక పూజ కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## పర్యావరణహిత మట్టి విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించాలి

### కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్, ఖమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్.

**బాలానగర్, సెప్టెంబర్ 13 (వార్త వేదిక సూర్య) :**



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణ కోసం జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ సూచనల మేరకు బాలానగర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఆదివారం రాజు కలని గాంధీ బొమ్మ వద్ద ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్, ఖమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్, కూకట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, బాలానగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు పులి శివ కుమార్ గౌడ్ హాజరై విగ్రహాల పంపిణి చేశారు. ఈ సందర్బంగా బండి రమేష్ మాట్లాడుతూ నగరంలో పర్యావరణహిత మట్టి విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించడాని కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో మాదిరిగానే స్థానిక మున్సిపల్, పర్యావరణ శాఖ లేదా స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఉచిత మట్టి విగ్రహాలను పెద్ద ఎత్తున పంపిణీ ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు పులి శ్రీకాంత్ పటేల్, అధికార ప్రతినిధి మధు మోహన్, సీనియర్ నాయకులు సత్యాపల్ రెడ్డి, మహంకాళి శ్రీనివాస్, శ్రీకాంత్ గౌడ్, సదా గౌడ్, దండు రవి గౌడ్, జల్లా శివ, జావీద్, భారత్, మహిళా నాయకురాలు సాయి భారతి, పద్మావతి, ఊర్మిళ, శ్రేమలత పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 6,013 కేసుల పరిష్కారం

### ప్రజలకు త్వరిత న్యాయం అందించడమే లక్ష్యం

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 13 (వార్తా వేదిక సూర్య )**
ఈ నెల 12 న నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా కేసులను వేగవంతంగా పరిష్కరించడంలో పోలీస్ శాఖ, న్యాయ విభాగం, ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో విశేష ఫలితాలు సాధించడం జరిగిందని, ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే ప్రధాన లక్ష్యంగా ఈ లోక్ అదాలత్ నిర్వహించబడిందిని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మొత్తం 6,013 కేసులు విజయవంతంగా పరిష్కరించబడినవని. వాటి లో డి.డి: 3,121 , ఈ పెట్టి కేసులు :2,208, ఐ.పి.సి కేసులు : 672, ఎస్.ఎల్.ఎల్ కేసులు : 12. ఉన్నాయని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ,జాతీయ లోక్ అదాలత్ వంటి కార్యక్రమాలు ప్రజలకు త్వరిత న్యాయం అందించడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న చిన్నచిన్న కేసులను పరస్పర అవగాహనతో, చట్టబద్ధంగా పరిష్కరించడం ద్వారా కోర్టులపై భారం తగ్గించడంతో పాటు, ప్రజల సమయం, ఖర్చు కూడా ఆదా అవుతుందని అన్నారు. అదేవిధంగా, ప్రజలు తమ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవడం వల్ల దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియల నుంచి విముక్తి పొందగలరని, భవిష్యత్తులో నిర్వహించే లోక్ అదాలత్ కార్యక్రమాల్లో కూడా ప్రజలు చురుకుగా పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది, న్యాయవాదులు, సంబంధిత శాఖల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ స్థాయిలో కేసుల పరిష్కారం సాధ్యమైందని జిల్లా ఎస్పీ అభినందించారు.

## సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలి

### - టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య ప్రతినిధి**



**సెప్టెంబర్ 13:** పెరుగుతున్న విద్యుత్ అవసరాల నేపథ్యంలో సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సంగారెడ్డి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డి పట్టణంలో భారత్ ఈవీ సోలార్ లిమిటెడ్ బ్రాంచ్ కార్యాలయాన్ని ఆదివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యుత్ ఖర్చులను తగ్గించుకునేందుకు ప్రతి ఒక్కరూ సోలార్ విద్యుత్ వ్యవస్థలను వినియోగించుకోవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గృహ అవసరాల కోసం సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకునే వారికి సబ్సిడీ సౌకర్యం కల్పిస్తున్నాయని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.భారత్ ఈవీ సోలార్ లిమిటెడ్ డిస్ట్రిబ్యూటర్లు ప్రసాద్, కళ్యాణ్ మాట్లాడుతూ.. గృహ అవసరాలకు అనుగుణంగా ఒక కిలోవాట్ నుంచి పది కిలోవాట్ల సామర్థ్యం వరకు సోలార్ యూనిట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సంగారెడ్డిలో బ్రాంచ్ ఏర్పాటు చేయడం ద్వారా స్థానికులకు సౌర విద్యుత్ వ్యవస్థలపై అవగాహన, సలహాలు, సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, రమేష్, కంపెనీ ప్రతినిధులు, డిస్ట్రిబ్యూటర్లు తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేతను కలిసిన ఎన్.ఎస్.యు.ఐ నల్గొండ జిల్లా అధ్యక్షులు అంజన్ కుమార్ యాదవ్

**నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 13 (వార్తా వేదిక సూర్య )**
నల్గొండ డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత ని ఎన్.ఎస్.యు.ఐ నల్గొండ జిల్లా అధ్యక్షులు



అంజన్ కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లాలో విద్యార్థుల సమస్యలు, యువత ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యార్థి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడం తదితర అంశాలపై చర్చించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్.ఎస్.యు.ఐ నిరంతరం కృషి చేస్తుందని అంజన్ కుమార్ యాదవ్ తెలిపారు. విద్యార్థులు, యువతకు అండగా ఉంటూ వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమం లో ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర కార్యదర్శి బైరు ప్రసాద్ గౌడ్, దుర్గం జగదీష్, నిఖిల్, సాయి, రావుల పవన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గౌడ సంఘం ఉపాధ్యక్షులుగా మాధగని సత్తయ్య నియామకం

**గట్టుప్పల.సెప్టెంబర్ 13.వార్త వేదిక సూర్య:**
నల్లగొండ జిల్లా గౌడ సంఘం ఉపాధ్యక్షులుగా గట్టుప్పల మండల కేంద్రనికి చెందిన మాధగని సత్తయ్య నియామకం అయ్యారు.జిల్లా అధ్యక్షుడు నకిరేకంటి కాశయ్య గౌడ్ వారికి నియామక పత్రం అందజేశారు. జిల్లా గౌడ సంఘం ఉపాధ్యక్షులు మాధగని సత్తయ్య మాట్లాడుతూ గౌడ సంఘం అభివృద్ధి గీత కార్మికుల సంక్షేమం గౌడ కులస్తుల సమస్యల పరిష్కరం కొరకు కృషి చేస్తానని తెలిపారు.





# నాగర్‌కర్నూల్



## నాంపల్లి ఎస్సై కె. లింగారెడ్డి హెచ్చరిక: డీజే సౌండ్ సిస్టమ్స్‌పై పూర్తి నిషేధం

నాంపల్లి సెప్టెంబర్ 13(వార్త వేదిక సూర్య)

నల్గొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రతినిధులు, నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాంపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ (ూ×) కె. లింగారెడ్డి గారు మాట్లాడారు. ఊరేగింపులు లేదా ఏ ఇతర వేడుకల్లోనూ డీజే (ఐజీ) సౌండ్ సిస్టమ్స్ ఉపయోగించడానికి పోలీసు అనుమతి లేదు. నిబంధనలను అతిక్రమించి డీజేలు ఏర్పాటు చేస్తే, దానివల్ల జరిగే అనవసర పరిణామాలకు మరియు చట్టపరమైన చర్యలకు నిర్వాహకులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది. వయోవృద్ధులు, చిన్న పిల్లలు మరియు రోగులకు శబ్ద కాలుష్యం వల్ల ఇబ్బందులు కలగకుండా చూసేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు.నిషేధాన్ని ధిక్కరించి డీజేలు ఉపయోగిస్తే సౌండ్ సిస్టమ్‌ను స్వాధీనం చేసుకోవడమే కాకుండా నిర్వాహకులపై చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు మరియు శబ్ద కాలుష్య నివారణకు గ్రామస్తులు, వేడుకల నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరించాలని ఎస్సై కోరారు.

## సరైన ప్రణాళికతో సమస్యకు శాశ్వత పరిష్కారం

వార్త వేదిక సూర్య నాగర్ కర్నూలు జిల్లా తేది 13




పేస్‌మేకర్ అమర్చించుకున్న ఓ రోగికి అనంతరం తీవ్రమైన ఇన్ఫెక్షన్ ఏర్పడింది. సమస్యను అదుపు చేసేందుకు ఆరు నెలల వ్యవధిలో దాదాపు నాలుగు సార్లు శస్త్రచికిత్సలు చేయించుకున్నప్పటికీ, ఇన్ఫెక్షన్ మళ్లీ మళ్లీ రావడంతో రోగి, కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.చివరకు యశోద హాస్పిటల్స్, సోమాజిగూడలో డా. జగదీశ్ మదిరెడ్డిను సంప్రదించారు. గత చికిత్సలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం సమస్యకు అసలు కారణాన్ని గుర్తించి, ప్రత్యేక ప్రణాళికతో సరిదిద్దే చికిత్సను విజయవంతంగా నిర్వహించారు.ఆ చికిత్స అనంతరం రెండేళ్లుగా ఇన్ఫెక్షన్ ఒక్కసారి కూడా తిరిగి రాలేదు. ప్రస్తుతం రోగి పూర్తిగా కోలుకొని సాధారణ జీవితం గడుపుతున్నారు.ఈ సందర్భంగా డా. జగదీశ్ మాట్లాడుతూ,"పేస్‌మేకర్ అమరిక సాధారణంగా జరిగే ప్రక్రియ అయినప్పటికీ, ఇన్ఫెక్షన్ వస్తే అది క్లిష్ట సమస్యగా మారవచ్చు. సరైన ప్రణాళిక, ఇన్ఫెక్షన్ నియంత్రణ, ఖచ్చితమైన చికిత్సా విధానం అత్యంత కీలకం. చిన్నగా కనిపించే ప్రక్రియలో కూడా మొదటి నుంచే సరైన నిర్ణయం, సరైన అమలు ఎంతో ముఖ్యం" అని తెలిపారు.అదేవిధంగా ప్రతి నెల రెండవ ఆదివారము మరియు నాలుగవ ఆదివారము డాక్టర్ జగదీశ్ మాడిరెడ్డి గారు పుల్లారెడ్డి హాస్పిటల్కి ఓపీడీ కోసం వస్తున్నట్టు తెలజూఘుఝఎ జరిగింది ఈ మీడియా సమావేశంలో పుల్లారెడ్డి హాస్పిటల్ మేనేజర్ సాయిబాబా గారు మరియు యశోదా హాస్పిటల్ యాజమాన్యం నుండి మేనేజర్ ఉమేశ్ గారు పాల్గొనడం జరిగింది

## రైతులకు 800 ట్రాన్స్‌ఫార్మర్లు

### విద్యుత్ సామగ్రి పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్..

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 13 (వార్తా వేదిక సూర్య):



కౌకుంట్ల మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద రైతులకు వ్యవసాయ అవసరాల కోసం ట్రాన్స్‌ఫార్మర్లు, ఏబీ స్విచ్‌లు, వైర్లు, విద్యుత్ పోల్స్ తదితర సామగ్రిని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్ ) పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గానికి సుమారు 800 ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేయించామని తెలిపారు. ఇప్పటికే దేవరకద్ర, చిన్నచింతకుంట మండలాల్లో పంపిణీ చేపట్టగా, ప్రస్తుతం కౌకుంట్ల రైతులకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేవరకద్ర నియోజకవర్గంలో రూ.1,000 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు నిధులు తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే వివరించారు. విద్యుత్ వ్యవస్థ బలోపేతానికి 13 సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపట్టామని, కౌకుంట్లలో మండల సముదాయ భవనం, ఆసుపత్రి, తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ తదితర సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. విద్యుత్ డిమాండ్ పెరగడంతో అక్కడక్కడ సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయని, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.కావాలంటే ఇదే వార్తకు ఇంకా కాంపాక్ట్‌గా 8--10 లైన్ల "షార్ట్ న్యూస్" వెర్షన్ కూడా తయారు చేస్తాను.

## భారతీయ సంస్కృతిని, కళలను ప్రపంచవ్యాప్తంగా విస్తృత పర్చేందుకు ఇస్కఫ్ కృషి చేస్తుంది

### హైకోర్టు న్యాయవాది, ఇస్కఫ్ రాష్ట్ర అధ్యక్షులు కడారు ప్రభాకర్ రావు

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 13 (వార్తా వేదిక సూర్య )

భారతీయ సంస్కృతిని, కళలను ప్రపంచవ్యాప్తంగా. విస్తృత పర్చేందుకు భారత సాంస్కృతిక సహకార, స్నేహ సంఘం (ఇస్కఫ్) కృషి చేస్తుందని హైకోర్టు న్యాయవాది, ఇస్కఫ్ రాష్ట్ర అధ్యక్షులు కడారు ప్రభాకర్ రావు పేర్కొన్నారు. ఆదివారం నల్గొండ లోని ఐఎంఏ హాల్లో ఇస్కఫ్ నల్గొండ జిల్లా మహాసభలు డాక్టర్ ఏ సి హెచ్ పుల్లారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన బ్రిక్స్ దేశాలు ఆంధ్ర రాజ్యాల దురాక్రమలను ప్రశ్నించడం ను హర్షించారు. అభివృద్ధి చెందుతున్న దేశాలకు సైతం అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ, ప్రపంచ బ్యాంకులలో తగిన స్థానం కోరటం సహితమైనది కాదన్నారు. గత 80 సంవత్సరాలుగా ఇస్కాఫ్ దేశ సమైక్యత, సమగ్రత కోసం కృషి చేస్తుందన్నారు. ఇటీవల వెనుజుల అధ్యక్షులు మదురోని అక్రమంగా అమెరికా సైన్యం అరెస్టు చేసి న్యూయార్క్ జైల్లో నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఐ ఏ ఎల్ రాష్ట్ర నాయకులు, ప్రముఖ న్యాయవాది మల్లెపల్లి ఆదిరెడ్డి మాట్లాడుతూ ఇరాన్ పై అకారణంగా అమెరికా యుద్ధం ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండించారు. అంతర్జాతీయంగా ప్రపంచ దేశాల శాంతి అలీన ఉద్యమ బలోపేతం, పాలస్తీనా, ఇరాక్ సరిహద్దు వివాదాల వంటి వాటిపై ఇస్కాఫ్




పోరాడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్కాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ పి దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు కారింగు బిక్షమయ్య, కరీం, కోశాధికారి అవ్వ విజయలక్ష్మి ,న్యాయవాదులు మునగాల నారాయణరావు, గుండె వెంకటేశ్వర్లు, కట్ట అనంతరెడ్డి, కస్తాల సర్పంచ్ ఎల్. సత్యం, ఐఎంఏ పట్టణ అధ్యక్షులు ఆర్ రమేష్ తదితరులు ప్రసంగించారు. అనంతరం ఇస్కాఫ్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవాధ్యక్షులుగా ప్రముఖ న్యాయవాది మల్లెపల్లి ఆదిరెడ్డి, జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ ఏ సి హెచ్ పుల్లారావు, ప్రధాన కార్యదర్శిగా కస్తాల సర్పంచ్ ఎల్. సత్యం, కోశాధికారిగా బి రామలింగం లతో పాటు 35 మందితో జిల్లా కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ: పేదలకు భరోసాగా కాంగ్రెస్ ప్రభుత్వం



### నాంపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి

నాంపల్లి సెప్టెంబర్ 13(వార్త వేదిక సూర్య):

నల్గొండ జిల్లా నాంపల్లి మండలం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, బాధితులకు సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తోంది. మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి ప్రత్యేక సహకారంతో, నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని 24 మంది లబ్ధిదారులకు రూ. 8,22,000 (ఎనిమిది లక్షల ఇరవై రెండు వేల రూపాయల) విలువైన సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద కుటుంబాన్ని ఆదుకోవడంలో సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గారి నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, సోషల్ మీడియా విభాగం ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ, రాజన్న అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వివాహేతర సంబంధంతో భర్త బలి



### భార్య, ప్రియుడు అరెస్ట్.. కేసు ఛేదించిన పోలీసులు డి. ఎస్. పి బుర్రి శ్రీనివాసులు



వార్త వేదిక సూర్య నాగర్ కర్నూల్ జిల్లా తేది 13:

అక్రమ సంబంధాల కారణంగా రెండు కుటుంబాలు నష్టపోతాయని డి. ఎస్. పి బుర్రి శ్రీనివాసులు అన్నారు. ఆదివారం నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ

నాగర్ కర్నూల్ పట్టణంలోని రాంనగర్ కాలనీలో ఈ నెల 10 తారీఖున హోటల్ వ్యాపారి మహమ్మద్ కరీం (43) హత్య కేసును పోలీసులు ఛేదించారు. సంబంధమే హత్యకు కారణమని తేలడంతో మృతుడి భార్య సలీమా బేగం (36), ఆమె ప్రియుడు వీ.ఎ. గౌస్ పాషా (29)ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

సలీమా బేగంకు రేవల్లి మండలం నాగాపూర్ కు చెందిన టైర్ పంక్చర్ షాపునిర్వాహకుడు( వరుసకు మరిది )గౌస్ పాషాతో గత రెండేళ్లుగా అక్రమ సంబంధం ఉంది. ఈ విషయం భర్త కరీంకు తెలిసి మందలించడంతో భార్యాభర్తల మధ్య గొడవలు జరిగాయి. పెద్దలు పంచాయితీ పెట్టి గౌస్ ను తిట్టడంతో కరీంను చంపేస్తానని బెదిరించాడు. మృతుని పై ఉన్న ఆస్తిని కొంతకాలం క్రితమే భార్య తన పేరు చేయించుకుంది . చంపితే ఆస్తి కూడా మనకు వస్తుందని ఇద్దరు కలిసి పథకం రచించుకున్నారు.పక్కా ప్లాన్ ప్రకారం ఈ నెల 7న సలీమా నెల్లూరు దర్గాకు వెళ్లింది. వాట్సాప్ కాల్ చేసి ఈ రోజే తన భర్త ను చంపాలని గౌస్ కు చెప్పింది. రాత్రి 2.30 గంటలకు కత్తి, గ్లౌసులతో వచ్చిన గౌస్, నిద్ర మత్తులో డోర్ తీసిన కరీం ను పదునైన కత్తి తో గొంతు కోసి దారుణం హత్య చేశాడు. హత్యకు ఉపయోగించిన కత్తి, బట్టలు, చెప్పులను దారిలో పొదల్లో పడేశాడు. మృతిని తమ్ముడు హుస్సేన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశారు. మొదట మృతుని భార్యను అదుపులోకి తీసుకొని విచారించగా అసలు విషయం బయటపడింది. మృతుని భార్యను, ఆమె ప్రియుడు గౌస్ ను ఆదివారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. వారి నుంచి హత్యకు ఉపయోగించిన కత్తి బట్టలు చెప్పులను స్వాధీనం చేసుకున్నారు.కేసును ఛేదించిన సీఐ అశోక్ రెడ్డి, ఎస్సై వెంకట్ రెడ్డి, కానిస్టేబుల్ భీముడు , వెంకటేష్ , హోంగార్డ్ రమేష్ ను డీస్పీ అభినందించారు.

## మేళ్లవాయి, మహమ్మదాపురం గ్రామాల్లో స్పెషల్ క్యాంపెయిన్ డే: పరిశీలించిన తహసీల్దార్

నాంపల్లి (సూర్య నాంపల్లి/వార్తా వేదిక):



నాంపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా స్పెషల్ క్యాంపెయిన్ డే (ూజూవఎఝుశ్రీ ఝుఎజూఝుఅస్త్రఅ ఝుఎ) నిర్వహించారు. మండలంలోని మేళ్లవాయి, మహమ్మదాపురం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ సందర్శించి, పరిశీలించారు.

?మేళ్లవాయి గ్రామంలోని 319, 320 పోలింగ్ స్టేషన్లను తహసీల్దార్ పర్యవేక్షించి, అర్హులైన గ్రామస్తులకు స్వయంగా ఓటరు నమోదు మరియు సవరణ ఫారాలను అందజేశారు. అలాగే మహమ్మదాపురం గ్రామంలోని 326, 327 సంఖ్య గల పోలింగ్ స్టేషన్లలో నిర్వహించిన స్పెషల్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ?ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద అర్హులైన పౌరుల నుంచి కొత్త ఓటరు నమోదు, మార్పులు చేర్పులకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ఓటరు సేవలకు సంబంధించిన పత్రాలను స్థానికులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో బిఎల్ఓలు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బీసీల సంక్షేమంపై నిర్లక్ష్యం వీడాలి

### బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి

వార్త వేదిక సూర్య నాగర్ కర్నూలు జిల్లా తేది 13



ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఒక ప్రకటనలో బీసీ పొలిటికల్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి మానుకొని, విద్యార్థుల ఫీజుల చెల్లింపు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై ఉదాసీనత, బీసీ సంక్షేమ శాఖను నిర్వీర్యం చేసే విధానాలను మానుకోవాలని అన్నారు. స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లపై ఉన్న స్టేను తొలగించేందుకు సీనియర్ న్యాయవాదులను నియమించి వాదించాలని అవసరమైతే అఖిలపక్ష బృందాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ధన్నోజు అరవింద్ చారి ఒక ప్రకటనలు డిమాండ్ చేశారు.

## కురుమూర్తి దేవస్థానానికి రూ.47.16 లక్షల అదనపు ఆదాయం..

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 13 (వార్తావేదిక సూర్య):

కురుమూర్తి స్వామి దేవస్థానానికి ఈ ఏడాది టెండర్ల ద్వారా గతేడాదితో పోలిస్తే రూ.47.16 లక్షల అదనపు ఆదాయం సమకూరింది. ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (+వీ=) మార్గదర్శకత్వంలో చైర్మన్ బత్తుల బాలరాజు, పాలక మండలి ఆదాయ వనరుల పెంపుపై దృష్టి సారించారు.

కొబ్బరికాయలు, తలనీలాలు, ఎగ్జిబిషన్, లైటింగ్, పూజా సామగ్రి, లడ్డూ--పులిహోర ప్రసాదం తదితర టెండర్ల ద్వారా గతేడాది రూ.2,02,75,000 ఆదాయం రాగా, ఈ ఏడాది రూ.2,49,91,141కు పెరిగింది. పెరిగిన ఆదాయాన్ని భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు, ఆలయ అభివృద్ధికి వినియోగించనున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి.

## అరేబియా రుచులకు మహబూబ్‌నగర్‌లో కొత్త చిరునామా

### గల్ఫ్ బైట్స్‌ను ప్రారంభించిన మిథున్ రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 13 (వార్తావేదిక సూర్య):





మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన లి"గల్ఫ్ బైట్స్ -- అరేబియా రుచుల విందు"లిను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కోత్వాల్, డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మిథున్ రెడ్డి మాట్లాడుతూ గల్ఫ్ బైట్స్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. అరేబియా వంటకాలతో ప్రారంభమైన ఈ నూతన సంస్థకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభించాలని ఆకాంక్షించారు. వ్యాపార రంగంలో సంస్థ మరింత అభివృద్ధి చెంది ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు.

కార్యక్రమంలో కార్పొరేటర్లు ఉమర్ కోత్వాల్, ఆవేజ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2 సంచిక : 117
సోమవారం 14 సెప్టెంబర్ 2026



## వినాయక చవితిని భక్తితో జరుపుకోవాలి

### - ఐక్యత, సుఖసంతోషాలతో పండుగ వేడుకలు జరుపుకుందాం

### కూనంనేని సాంబశివరావు

హైదరాబాద్, సెప్టెంబర్ 13 (వార్తావేదిక సూర్య): వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ఐక్యతతో, సుఖసంతోషాల నడుమ కలిసిమెలిసి జరుపుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆకాంక్షించారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఆదివారం ఆయన పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ ప్రాంతాలు, బస్తీలు, ప్రధాన కూడళ్లలో పెద్దఎత్తున ప్రతిష్టించిన వినాయక మండపాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మండపాల పరిసర ప్రాంతాల్లో మున్సిపల్ కార్పొరేషన్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు నిరంతరం పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించాలని, చెత్తాచెదారం పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని, రాత్రి వేళల్లో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. అలాగే భక్తులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులకు ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. నవరాత్రి ఉత్సవాలు ముగిసే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించేలా అన్ని శాఖల సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## సెప్టెంబర్ 17ను అధికారికంగా విమోచన దినోత్సవంగా నిర్వహించాలి

### - సర్దార్ పటేల్ కృషితోనే నిజాం పాలన నుంచి తెలంగాణకు విముక్తి

### - విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు

కొత్తగూడెం, సెప్టెంబర్ 13 – (వార్తావేదిక సూర్య): నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పించడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని సెప్టెంబర్ 17న ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని జిల్లా బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిజాం పాలకులు ప్రజా సంక్షేమాన్ని విస్మరించి అధిక పన్నులు వసూలు చేస్తూ ప్రజలను తీవ్రంగా దోపిడీ చేశారని ఆరోపించారు. బ్రిటిష్ పాలకుల అండతో నిజాం పాలన సుదీర్ఘకాలం కొనసాగిందన్నారు. చివరకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేపట్టిన 'ఆపరేషన్ పోలో' ద్వారా హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమై తెలంగాణకు విముక్తి లభించిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే సెప్టెంబర్ 17ను అధికారికంగా విమోచన దినోత్సవంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చిన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని అమలు చేయలేదని విమర్శించారు. తెలంగాణ విమోచన పోరాటంలో కమ్యూనిస్టులు కూడా కీలకంగా పోరాడారని, అయితే ప్రస్తుతం రాజకీయ ప్రయోజనాల కోసం వివిధ పార్టీలతో పొత్తులు పెట్టుకోవడానికే పరిమితమయ్యారని అన్నారు. సెప్టెంబర్ 17న హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో తెలంగాణ విమోచన దినోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటు నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన అమరవీరుల త్యాగాలు, సాహసాలను ప్రతిబింబించే మ్యూజియాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ విమోచన చరిత్ర, అమరవీరుల త్యాగాలను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విమోచన దినోత్సవ కార్యక్రమాల్లో ప్రజలంతా పాల్గొని తెలంగాణ చరిత్రను స్మరించుకోవాలని దేవకి వాసుదేవరావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి జాటోత్ వెంకన్న నాయక్, కార్పొరేటర్ భాగ్యలక్ష్మి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సముద్రాల గాయత్రి, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు మైసమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ ఎన్నిక



మహబూబ్నగర్ బ్యూరో, సెప్టెంబర్ 13 (వార్తావేదిక సూర్య): చైతన్యనగర్‌లోని శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో ఆదివారం ఆలయ అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ అభివృద్ధి, నిర్వహణ, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు నూతన కమిటీ కృషి చేయాలని నిర్ణయించారు. కమిటీ అధ్యక్షులుగా నల్ల కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కొత్త చెన్నయ్య, కోశాధికారిగా మామిళ్ల శ్రీనివాసులు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బీఎస్ఎన్ఎల్ కృష్ణయ్య, డాక్టర్ రాజు, అనుప జయరాజ్, సహాయ కార్యదర్శిగా మల్లికార్జున్, గౌరవ అధ్యక్షులుగా బాదేపల్లి శంకర్ బాబు ఎంపికయ్యారు. అదేవిధంగా గౌరవ సలహాదారులుగా బాదేపల్లి రంజిత్ బాబు, జంగం రామచంద్రయ్య, జాజాల దశరథం, నీరడి చెన్నయ్య, నీరడి శివకుమార్, ఉమాశంకర్ గౌడ్, నందకిషోర్ గౌడ్, నల్ల శంకర్, కావలి శ్రీనివాసులు, వెంకటస్వామి గౌడ్, ఎడ్ల రవి గౌడ్లను ఎన్నుకున్నారు.

కార్యవర్గ సభ్యులుగా నల్ల రవి, కొత్త మూర్తి, సప్పిడి నరసింహ, బండి సతీష్, నీరడి అనిల్ కుమార్, నీరడి ప్రదీప్ చంద్ర, జంగం శ్రీనివాసులు, జాజాల కిషోర్, జాజాల సాయి చరణ్, మొదల సురేందర్, జంగం వెంకట్ రాములు, నల్ల రామకృష్ణ, నల్ల అభిషేక్, రాజేష్ తదితరులను ఎంపిక చేశారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు భక్తుల సహకారంతో దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని సభ్యులు తెలిపారు.

# అక్రమ కల్లు డిపోపై ఎక్సైజ్ మెరుపు దాడి



### 1000 లీటర్ల కల్లు, 4.25 కిలోల అనుమానాస్పద మత్తు పదార్థం స్వాధీనం

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 13 (వార్తావేదిక సూర్య): అక్రమ కల్లు డిపోలపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. రాష్ట్ర మద్యనిషేధం, ఆబ్కారీ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ జి. శ్రీనివాస్ సూచనలతో, ఏఈఎస్ కె. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ఈ దాడులు చేపట్టారు. నాగర్‌కర్నూల్ స్టేషన్ పరిధిలోని బిజినేపల్లి మండలం లాట్పల్లి గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్నట్లు గుర్తించిన కల్లు డిపోపై అధికారులు దాడి చేశారు. ఈ సందర్భంగా 1000 లీటర్ల కల్లును స్వాధీనం చేసుకుని అక్కడికక్కడే పారబోశారు. కృత్రిమ కల్లు తయారీలో వినియోగించే అనుమానాస్పద మత్తు పదార్థం 4.25 కిలోలు, ఒక హీరో హోండా ప్యాషన్ ప్లస్ బైక్ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో అంకిల్ల రామలింగంను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు. డిపో నిర్వహకుడిగా పేర్కొంటున్న వంగ రాజేందర్ గౌడ్ అలియాస్ రాజు గౌడ్ పరారీలో ఉన్నాడని, అతడిని త్వరలో అరెస్ట్ చేస్తామని ఏఈఎస్ కె. శ్రీనివాస్ వెల్లడించారు. దాడిలో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ పి. శ్యామ్‌సుందర్ రావు, ఎస్ఐ దేవులపల్లి కృష్ణ, సిబ్బంది రియాజ్, శివప్రసాద్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు. అక్రమ మద్యం, మత్తు పదార్థాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# వినాయక మండపాలను పరిశీలించిన వన్‌టౌన్ పోలీసులు

### నిర్వాహకులకు భద్రతా సూచనలు.. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 13 (వార్తావేదిక సూర్య): వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో జిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య సిబ్బందితో కలిసి పట్టణంలోని వివిధ వినాయక మండపాలను ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులతో మాట్లాడి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. మండపాల వద్ద విద్యుత్ వైరింగ్‌లో జాగ్రత్తలు పాటించాలని, నాణ్యమైన వైర్లను వినియోగించాలని, భక్తుల రద్దీకి అనుగుణంగా వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజలు, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని, డీజేలు, లౌడ్‌స్పీకర్ల విషయంలో శబ్ద కాలుష్య నిబంధనలు పాటించాలని తెలిపారు.

**మండపాల రిజిస్ట్రేషన్‌పై అవగాహన...**

వినాయక మండపాల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని ఇన్‌స్పెక్టర్ అప్పయ్య నిర్వాహకులకు అవగాహన కల్పించారు. మండపం ప్రదేశం, విగ్రహ వివరాలు, కమిటీ సభ్యులు, ఫోన్ నంబర్లు, ప్రతిష్ఠాపన–నిమజ్జనం తేదీలు, సమయాలు, నిమజ్జన ప్రదేశం, వాహనం, వాలంటీర్ల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.

నిర్వాహకులకు ఇబ్బందులు లేకుండా ఇన్‌స్పెక్టర్ స్వయంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పర్యవేక్షించి పలువురు నిర్వాహకులతో ఆన్‌లైన్‌లో మండపాల రిజిస్ట్రేషన్ పూర్తి చేయించారు. విగ్రహ ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు పోలీసులకు నిర్వాహకులు, యువత, భక్తులు సహకరించాలని కోరారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ వన్‌టౌన్ పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటారని ఇన్‌స్పెక్టర్ అప్పయ్య తెలిపారు.





## చెన్నారెడ్డిపల్లి చెరువు కట్ట దుస్థితి

### గుంతలమయమైన దారి.. ఇరువైపులా పెరిగిన చెట్లతో ఇబ్బందులు

మహబూబ్నగర్ బ్యూరో, సెప్టెంబర్ 13 (వార్తావేదిక సూర్య): చెన్నారెడ్డిపల్లి చెరువు కట్ట దారికి కనీస నిర్వహణ లేక అధ్వానంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువు కట్టపై రహదారి మొత్తం గుంతలమయంగా మారడంతో పాటు ఇరువైపులా చెట్లు, పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగి దారి సైతం ఇరుకుగా మారింది. వాహనదారులు, స్థానికులు ఈ దారిలో ప్రయాణించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాత్రి వేళల్లో చెట్ల పొదల కారణంగా ప్రమాదాల భయం నెలకొంటోందని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు చెరువు కట్టను పరిశీలించి గుంతలను పూడ్చి రహదారిని బాగుచేయడంతో పాటు ఇరువైపులా పెరిగిన చెట్లు, పిచ్చి మొక్కలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.





# మహబూబ్‌నగర్



## వివిధ శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 13 (వార్తావేదిక సూర్య):



జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ఆదివారం పలు ప్రాంతాల్లో జరిగిన వివిధ శుభకార్యాల్లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

జడ్చర్ల నియోజకవర్గం నవాబుపేట మండలం ఇప్పటూర్ మాజీ సర్పంచ్ బొల్లవరం భూపాల్ రెడ్డి కుమార్తెలు రక్షిత, అక్షిత, దీక్షితల పుట్టుచీర మహోత్సవానికి రాయికల్ టోల్‌గేట్ సమీపంలోని టీఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో హాజరయ్యారు. అలాగే మిడ్జిల్ మండలం కంచనపల్లి గ్రామానికి చెందిన బండారి అంజనేయులు కుమార్తె పుట్టుచీర మహోత్సవంలో పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ పట్టణంలోని 11వ డివిజన్ బండమీదిపల్లికి చెందిన బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ టంకర విజయకుమార్ గౌడ్ మేనల్లుడి డోలారోహణ కార్యక్రమానికి ఏనుగొండలోని రాజరాజేశ్వరి కన్వెన్షన్ హాల్‌లో హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అదేవిధంగా నారాయణపేట నియోజకవర్గం మరికల్ మండలం పెద్దచింతకుంటకు చెందిన తొండ వేణుగోపాల్ కుమారుడు అభిరామ్, పుష్పాలంకరణ మహోత్సవంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబ సభ్యులతో ఎర్ర శేఖర్ ఆత్మీయంగా ముచ్చటించి శుభాకాంక్షలు తెలిపారు.

## సాంస్కృతిక సారథిలో 1000 ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలి

### మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని అమలు చేయాలని తెలంగాణ ఉద్యమ కళాకారుల డిమాండ్

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 13 (వార్తావేదిక సూర్య):





తెలంగాణ ఉద్యమంలో ఆటపాటలతో ప్రజలను చైతన్యపరిచిన ఉద్యమ, నిరుద్యోగ కళాకారులకు న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమ, నిరుద్యోగ కళాకారుల సంఘం డిమాండ్ చేసింది. సాంస్కృతిక సారథిలో 1000 ఉద్యోగాల భర్తీకి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి, అర్హులైన కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు.

సంఘం కోశాధికారి డాక్టర్ సలావుద్దీన్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో కళాకారులు తమ ఆటపాటలతో ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారని గుర్తు చేశారు. గతంలో సాంస్కృతిక సారథిలో 550 ఉద్యోగాలు భర్తీ చేసినప్పటికీ అర్హులైన అనేక మంది కళాకారులకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కళాకారులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి, మేనిఫెస్టోలోనూ ప్రస్తావించినప్పటికీ రెండున్నరేళ్లు గడిచినా ఉద్యోగాల భర్తీపై స్పష్టత లేదన్నారు.

ఇటీవల అసెంబ్లీలో సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కళాకారులను ఆదుకుంటామని చెప్పడం మాత్రమే కాకుండా, ఉద్యోగాల భర్తీకి వెంటనే నోటిఫికేషన్ జారీ చేసి ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా కళాకారులను సమీకరించి ర్యాలీలు, ఆందోళనలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని, అవసరమైతే చలో రవీంద్రభారతి కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు బాలరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిమ్స్‌లో పార్కింగ్ కష్టాలు

**- వర్షపు నీటితో గుంతలమయం..**
**వాహనదారులకు తప్పని ఇబ్బందులు**

**భువనగిరి//బీబీనగర్, సెప్టెంబర్ 13 వార్త వేదిక సూర్య**

బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రిలో పార్కింగ్ సమస్య రోగులు, వారి సహాయకులు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ఆసుపత్రికి నిత్యం పెద్ద సంఖ్యలో రోగులు, వారి కుటుంబ సభ్యులు కార్లు, ద్విచక్ర వాహనాలపై వస్తుండటంతో వాహనాలను నిలిపేందుకు తగిన సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నట్లు పలువురు చెబుతున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో పార్కింగ్ ప్రాంతంలో పలుచోట్ల గుంతలు ఏర్పడి, నీరు నిలిచిపోవడంతో వాహనాలను పార్కింగ్ చేయడం మరింత ఇబ్బందికరంగా మారిందని వాహనదారులు పేర్కొంటున్నారు. పార్కింగ్ ప్రాంతం సక్రమంగా లేకపోవడంతో వాహనాలు అస్తవ్యస్తంగా నిలిపే పరిస్థితి






ఏర్పడుతోందని, దీంతో ఆసుపత్రి పరిసరాల్లో రాకపోకలకు అంతరాయం కలుగుతోందని అంటున్నారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వచ్చే రోగుల వాహనాలకు పార్కింగ్ విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కారు, ద్విచక్ర వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాలను కేటాయించి, వర్షపు నీరు నిలవకుండా తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

పార్కింగ్ స్థలాన్ని అభివృద్ధి చేసి గుంతలను పూడ్చడంతో పాటు వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలని రోగులు, వారి సహాయకులు, వాహనదారులు సంబంధిత ఎయిమ్స్ అధికారులను కోరుతున్నారు.



## యాదాద్రి భువనగిరి

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి



**చౌటుప్పల్ సెప్టెంబర్ 13 వార్తా వేదిక సూర్య:** ఉమ్మడి నల్గొండ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రజా నాయకుడు, మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి తెలంగాణ మంత్రివర్గంలో సముచిత స్థానం (మంత్రి పదవి) కల్పించాలని చౌటుప్పల్ షాదీకాన చైర్మన్ ఎండి. కరీం అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయం, నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారానికి పోరాడుతూ, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్న నిబద్ధత కలిగిన నాయకుడు రాజగోపాల్ రెడ్డి నాయకత్వ పటిమ: ప్రజా సమస్యలపై ఆయనకున్న స్పష్టమైన అవగాహన, నిర్ణయాత్మక నాయకత్వం ప్రభుత్వ పాలనకు, సంక్షేమ పథకాల అమలుకు మరింత బలాన్ని చేకూరుస్తాయని కరీం కోరారు. లి నియోజకవర్గ సమగ్రాభివృద్ధి: ప్రజాదరణ కలిగిన నాయకుడిగా ఆయన సేవలు రాష్ట్రానికి, మునుగోడు నియోజకవర్గంతో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధికి ఎంతో అవసరం.కావున, కాంగ్రెస్ అధిష్టానం మరియు ముఖ్యమంత్రి పరిశీలించి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పించి, మునుగోడు ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని ఆయన కోరారు.

## డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బుర్రు అనిల్ కుమార్ ఎన్నిక



**మోత్కూరు / అడ్డగూడూరు సెప్టెంబర్ 13 ( వార్త వేదిక సూర్య):** ఇటీవల చౌటుప్పల్ మండల కేంద్రంలో జరిగిన డివైఎఫ్ఐ జిల్లా 3వ మహాసభలో డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అడ్డగూడూరు మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన బుర్రు అనిల్ కుమార్ ను డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన అనిల్ కుమార్ మాట్లాడుతూ ఎస్. ఎఫ్. ఐ. అడ్డగూడూరు,మోత్కూరు మండలాల కార్యదర్శిగా,ఎస్. ఎఫ్. ఐ. జిల్లా సహాయ కార్యదర్శిగా ఎస్ఎఫ్ ఐ. జిల్లా అధ్యక్షుడిగా సుదీర్ఘ కాలంగా పని చేశానని తెలిపారు. ప్రస్తుతం సిపిఎం అడ్డగూడూరు మండల కార్యదర్శి గా రెండు పర్యాయలుగా కొనసాగుతున్నానని చెప్పారు. తన సేవలను గుర్తించి యువజన సంఘానికి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కీలకమైన పదవిలో స్థానం కల్పించిన డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీకి డివైఎఫ్ఐ జిల్లా కమిటీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరిగిపోతున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహారిస్తుందని ఆరోపించారు. రానున్న రోజుల్లో నిరుద్యోగులకు ఉద్యోగాల కోసం జిల్లా వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు రూపొందిస్తామన్నారు..

## చెక్‌డ్యామ్‌లోకి నీరు.. రైతు కళ్లల్లో ఆనందం



**మోత్కూరు, సెప్టెంబర్ 13 ( వార్త వేదిక సూర్య):** గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండలంలోని సదర్శాపూర్ గ్రామ చెక్‌డ్యామ్‌లోకి క్రమంగా నీరు చేరుతోంది. దీంతో సాగునీటి కోసం ఎదురుచూస్తున్న రైతులల్లో ఆశలు చిగురించాయి. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది జూన్ నుంచి ఖరీఫ్‌లో వరి సాగు చేసిన రైతులకు సరైన నీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొంది. చేతికి వచ్చిన పంట నీరు లేక దెబ్బతింటుందేమోనని ఆందోళన చెందుతున్న తరుణంలో శని, ఆదివారాల్లో కురిసిన వర్షాలు కాస్తా ఊరటనిచ్చాయని రైతులు తెలిపారు. చెక్‌డ్యామ్‌లోకి నీరు చేరడంతో వాగు పరివాహక ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరిగి బోర్లు, బావులకు కూడా ప్రయోజనం చేకూరుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా వాగులో ఏర్పాటు చేసిన చిన్న మోటార్లు వరద ఉధృతికి కొట్టుకుపోయే ప్రమాదం ఉండటంతో ఆయా కట్టు రైతులు ముందస్తుగా వాటిని తొలగించుకుంటున్నారు. వర్షం మరికొంత కురిస్తే చెక్‌డ్యామ్ పూర్తిగా నిండితే తమ పంటలకు ఎంతో మేలు జరుగుతుందని రైతులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం కురిసిన వర్షం ఎండిపోతున్న పంటలకు జీవం పోసిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## పొంగిపొర్లుతున్న పొడిచేడు మూసీవాగు



**మోత్కూరు, సెప్టెంబర్ 13 ( వార్త వేదిక సూర్య):** గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మోత్కూరు మండలం పొడిచేడు నార్కట్ పల్లి మండలం అమనబోలు గ్రామాల మధ్య ఉన్న మూసీ వాగు ఆదివారం పొంగి పొర్లుతుంది. ఈ ఏడాది వర్షాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా నేపథ్యంలో ఈ వర్షాలు ఆయకట్టు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## యజ్ఞ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 108 మట్టి గణపతి ప్రతిమల పంపిణీ



**చౌటుప్పల్ సెప్టెంబర్ 13 వార్తా వేదిక సూర్య**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల మండల కేంద్రంలోని రామాలయ ప్రాంగణంలో యజ్ఞ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 108 మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు నల్ల భూమిక మాట్లాడుతూ గత 3 సంవత్సరాలుగా సంస్థ ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేస్తున్నాము , ప్రతీ సంవత్సరం కూడా మట్టి గణపతి విగ్రహాలను ఆదరణ పెరుగడం సంతోషకరం అన్నారు , (ప్లాస్టర్) ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన విగ్రహాలు వినియోగం తగ్గించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు యాట మహేందర్ , బడుగు హరినాథ్ , నల్ల ఉదయ్ కిరణ్, రాపోలు ఉదయ్ శంకర్ , పోలేపల్లి మహేష్ ,బొబ్బిల్ల సుభాష్ , మరియు తదితరులు పాల్గొన్నారు

## రైతు పండించిన పంటకు పార్లమెంటులో చట్టం చేయాలి

**- రైతు సంఘం రాష్ట్ర కమిటీసభ్యులు**
**బండ శ్రీశైలం**

**చండూరు, సెప్టెంబర్ 13 వార్తా వేదిక సూర్య**

రైతు పండించిన అన్ని రకాల పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం పార్లమెంటులో చేయాలని ఈ డిమాండ్‌తో నవంబర్ 15 నుండి 18 వరకు నల్లగొం డలో జరిగే అఖిల భారత రైతు మహాసభలు వేదిక కానున్నాయని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. ఆదివారం చండూరు మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావే శం మొగు దాల వెంకటేశం అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక 3 నల్ల చట్టాల వల్ల రైతాం గానికి తీవ్ర నష్టం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు పండించిన పంటకు ధరలు పెరగడం లేదని దీనితో రైతు ఆత్మహ త్యలు పెరిగా యని ఆయన అన్నారు. కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ ల ను రద్దు చేయాలని, పాత కార్మిక చట్టాలను పునరుద్ధరిం చాలన్నారు. ఇటీవల భారత్– అమెరికా చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పం దం వల్ల దేశ స్వాతంత్రానికి, సార్వభౌమత్వానికి తాకట్టు పెట్టే విధంగా ఉందని, దీనికి వ్యతిరేకంగా వ్యవసాయ రంగా రక్షణ కోసం రైతులు నిరంతరం ఉ ద్యమాలు చేయాలన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పూర్తిగా విఫలమైం దన్నారు. రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా అంద దం లేదని, ధరణి స్థానంలో భూభారతి తీసుకొ చ్చినప్పటికీ ఏమాత్రం ఉపయోగం లేకుండా పోయిందన్నారు. యూరియా, పత్తి ఆన్లైన్ యాప్ ల పేరుతో రైతులను గోసపెడుతుందని, సరైన సమయ ంలో పంటలకు వర్షాలు రాకపోవ డంతో రైతన్న పండించిన పంటలకు ఇప్పటికే తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలను మానుకో వాలన్నారు. అఖిల భారత




మహాసభలు నవంబర్ 15 నుండి 18 వరకు నల్లగొం డలోజరుగుతున్నాయని, ఈ మహాసభల జయప్రదానికి ఈ ప్రాంత ప్రజలు ఆర్థిక తోడ్పాటు అందించి రైతాంగ ఉద్యమాలను ముందుకు తీసుకపోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎం మండల కమిటీ సభ్యులు చిట్టిమల్ల లింగయ్య, మోగుదాల వెంకటేశం, ఈరటి వెంకటయ్య, కొత్తపల్లి నరసింహ, గౌసియా బేగం,కంచర్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పింగల్ అన్న సేవాదళ్ అధ్యక్షుడు ఎండీ మోయిన్ జన్మదిన వేడుకలు

**- కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో సన్మానం.. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు**

**భువనగిరి//బీబీనగర్, సెప్టెంబర్ 13, వార్త వేదిక సూర్య :**



బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన పింగల్ అన్న సేవాదళ్ అధ్యక్షుడు ఎండీ మోయిన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్‌లు ఎండీ మోయిన్‌ను శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎండీ మోయిన్ ప్రజా సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ సేవాదృక్పథంతో ముందుకు సాగుతున్నారని అభినందించారు. ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి నరేందర్ రెడ్డి, మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ అక్బర్, ఉపసర్పంచ్ గోలి నరసింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఎండీ దస్తగిరి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు టం టం రాఘవేందర్,రాజూ డైరెక్టర్ ఉప్పలంచి శ్రీకాంత్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అరే ధర్మారెడ్డికి నివాళులర్పించిన వాకిటి అనంతరెడ్డి



**వలిగొండ: సెప్టెంబర్ 13 ( వార్తా వేదిక సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మామగారైన ఆరే ధర్మారెడ్డి ఇటీవల మరణించారు. ఆదివారం సూర్యాపేట జిల్లా ఆత్మకూరు (ఎస్) మండలం కందగట్ల గ్రామంలో జరిగిన దశదినకర్మ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి పాల్గొని కీర్తిశేషులు ఆరే ధర్మారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల, ఆహార పౌరసరఫరాల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి జిల్లా , వలిగొండ మండలంకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుంభం అనిల్ మామగారి దశదిన

**మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు**

**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 13 ,వార్త వేదిక సూర్య :**





భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్‌కుమార్ రెడ్డి మామగారి దశదిన కార్యక్రమానికి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్ తదితరులు మంత్రిని కలిశారు.

ఈ కార్యక్రమంలో 31వ వార్డు కౌన్సిలర్ సుమయ్య తబస్సుమ్, 8వ వార్డు కౌన్సిలర్ తాహెరా, బబ్లు, 24వ వార్డు కౌన్సిలర్ చల్లగురుగుల్ల రఘుబాబు, కృష్ణవేణి, పీఏసీఎస్ చైర్మన్లు కొండల్ రెడ్డి, సతీష్, సాయి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసింహ, సాయి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు పలువురు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, కుటుంబానికి మనోధైర్యం కల్పించారు.

## పెద్దయ్య నీ ఓటు నాకే..

మోత్కూరు, సెప్టెంబర్ 13 ( వార్త వేదిక సూర్య): కల్లుగీత కార్మిక పారిశ్రామిక సంఘం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం బిక్కేరు వాగు గుంటి పక్షాన పోటీ చేస్తున్న బుసిగంపల పుష్ప,సూధగాని కిష్టయ్య లు ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. పెద్దయ్య నీ ఓటు నాకే వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత పారిశ్రామిక సంఘం నాయకులు బుర్ర కృష్ణ, దాసగాని రమేష్, లోడే వెంకన్న బుర్ర శ్రీనివాస్, పరశు రాములు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 117 || సోమవారం || సెప్టెంబర్, 14, 2026



# యాదాద్రి భువనగిరి

# పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకుడినే పూజించాలి

**చౌటుప్పల్ సెప్టెంబర్ 13 వార్తా వేదిక సూర్య.** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవా ఆధ్వర్యంలో, చౌటుప్పల సుధా పిల్లల ఆసుపత్రి డాక్టర్ అవ్వారు శ్రీనివాస్ ప్రసాద్ సౌజన్యంతో వినాయక చవితి పండుగ సందర్భంగా ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని తన చేతుల మీదుగా మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయక విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారైన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందని, అందువల్ల సహజ సిద్ధమైన మట్టి వినాయక విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు.

మట్టి వినాయక విగ్రహాలను పూజించండి , పర్యావరణాన్ని పరిరక్షించండి అనే సందేశంతో గత పది సంవత్సరాలుగా లైన్స్ క్లబ్ చౌటుప్పల సేవ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వందల విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ ఉప్పు ఆంజనేయులు, అధ్యక్షులు ఎండి అతహర్ పాషా, ట్రెజరర్ బత్తిని రఘు, గోశిక కరుణాకర్, కాసుల వెంకటేశం, కొసనం రామ్ రెడ్డి, పోలోజు శ్రీనివాస చారి, కటకం ప్రశాంత్, కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, చిలువేరు మంగయ్య, వనం రాజు, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, అయ్యాడపు ప్రతాపరెడ్డి, సురోజు సత్యనారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణకు వాసవి క్లబ్ చేయూత

# మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

**- సామాజిక సేవలో ముందంజలో వాసవి క్లబ్**

**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 13 ,వార్త వేదిక సూర్య :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణలో భాగంగా వాసవి క్లబ్ భువనగిరి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. భువనగిరి పట్టణంలో ని కెనరా బ్యాంకు ఎదుట నిర్వహించిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ తంగెల్లపల్లి శ్రీవాణి రవికుమార్ ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో వాసవి క్లబ్ భువనగిరి ఎల్లప్పుడూ ముందంజలో ఉంటోందని అభినందించారు. మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణా నికి హాని కలగకుండా ప్రజల్లో అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావర ణహితమైన మట్టి విగ్రహాలను వినియో గించాల ని సూచించారు. కార్యక్రమానికి 19వ వార్డు కౌన్సిలర్ బండారు స్వర్ణలత, భువనగిరి పట్టణ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పసుపునూరి నాగభూషణం అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు బిజ్జాల మహేశ్, ప్రధాన కార్యదర్శి జంగాల హనువ ంతరావు, కోశాధికారి రాచమల్ల లక్ష్మీనారాయణ, ప్రోగ్రాం చైర్మన్ కొడితాల నవీన్, జోన్ చైర్మన్ పాలకుర్తి వేణుమాధవ్, రీజియన్ సెక్రటరీ ఆకుల రమేష్, మాజీ డిప్యూటీ గవర్నర్ మంచాల ఋషికేష్, మాజీ జోన్ చైర్మన్ చీకటిమల్ల రాము లు, మాజీ అధ్యక్షులు పసుపునూరి మనోహర్, మంచికంటి రవి, గాదె శ్రీనివాస్, పులిగిళ్ల సోమచంద్ర గుప్త, సీనియర్ సభ్యులు మంచికంటి వెంకటేశం, రావుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# కోతులారంలో ఘనంగా బీరప్ప బోనాలు



**ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రతినిధి మునుగోడు, సెప్టెంబర్ 13 (వార్తా వేదిక సూర్య):**
మునుగోడు మండల పరిధిలోని కోతులారం గ్రామం లో కురుమల కుల దైవం బీరప్ప స్వామి బోనాలను కనుల పండువగ ఆదివారం నిర్వహించారు. మహిళలు బోనాలను భక్తి శ్రద్ధలతో ఎత్తుకొని బొడ్రాయి వద్ద ప్రదిక్షణలు చేసి అనంతరం ర్యాలీగా వెళ్లి బీరప్ప ఆలయం వద్ద స్వామివారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. దారి వెంబడి ఒగ్గు కళాకారుల డోలు వాయిద్యాలు,పోతురాజుల విన్యాసాలు శివసత్తుల పూనకాలు అందరినీ అలరించాయి. ఉత్సవాల్లో పెద్ద కురుమ మిరియాల మల్లేష్ ,సెల్వోజి మైల బీరప్ప, గ్రామ సర్పంచ్ జాల జంగయ్య , మైల మల్లేష్ , కనకాల శ్యామ్ , గుజ్జ కృష్ణ గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

**మోత్కూరు, సెప్టెంబర్ 13 ( వార్త వేదిక సూర్య):**



గత అసెంబ్లీ ఎన్నికలు ముందు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీ లతో అనేక హామీలు ఇచ్చి అధికారం వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ జిల్లా నాయకులు,సర్పంచుల ఫోరం జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య ఆరోపించారు. ఆదివారం మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత బహుజనుల ఇచ్చిన హామీలలో బాగంగా దళితులకు అంబేద్కర్ అభయస్తం రైతులకు భరోసా రైతు బీమా రాజీవ్ యువ వికాసం యువతకు ఉద్యోగాలు ఇస్తామని హామీలు నేటికి జాడ పత్తా లేవన్నారు. విద్యార్థులకు ఫీజు,రీయంబర్స్‌మెంట్ మహిళలకు సంక్షేమ పథకాలు వృద్ధులకు వికలాంగులకు, పెన్షన్లు ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసాకళ్యాణ లక్ష్మి పథకాలు పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల అభివృద్ధి సంక్షేమానికై గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు బీమా,డబుల్ బెడ్ రూమ్,కళ్యాణ లక్ష్మి, రైతు రుణమాఫీలతో పాటు అనేక సంక్షేమ పథకాలను పెట్టిందని గుర్తు చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

# చిన్నపాటి వర్షానికే ఎస్సీ కాలనీలో బురద మాయం..

**- ఇబ్బందులు పడుతున్న ప్రజలు**





**మోత్కూరు, సెప్టెంబర్ 13 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని కొండగడప ఎస్సీ కాలనీలో చిన్నపాటి వర్షానికి సీసీ రోడ్డు నిర్మాణం క్రిందికి కృంగడంవల్ల దీంతో వర్షపు నీరు అక్కడికి చేరుకొని దోమలు,ఈగలతో ఆ కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై పలుమార్లు మున్సిపల్ అధికారులు దృష్టికి తీసుకు పోయిన పట్టించుకోవడంలేదని ఆ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు తమ సమస్యను శాశ్వత పరిష్కారం చేయాలని కోరుతున్నారు.

# అర్హులైన ఓటర్లందరినీ జాబితాలో ఉండాలి

**- సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ హరిసింగ్.**



**మోత్కూరు, సెప్టెంబర్ 13 (వార్త వేదిక సూర్య ):** అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని, సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. హరిసింగ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం మోత్కూరు మున్సిపాలిటీలోని ఎంపీపీఎస్ లో ఉన్న పోలింగ్ బూత్ కేంద్రంతోపాటు పలు పోలింగ్ బూత్‌లను ఆయన పరిశీలించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, బీఎల్‌వోల పనితీరు, ఓటర్లకు అందుతున్న సమాచారం తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ హరి సింగ్ మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఓటర్లు అధికారులకు సహకరించాలని కోరారు. నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్లక్ష్యం చేయకుండా స్వయంగా హాజరై తమ వివరణను సమర్పించాలని సూచించారు. ఓటర్ల సవరణకు అక్టోబర్ 7 వరకు గడువు ఉందని పేర్కొన్నారు. నోటీసులపై ఓటర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపడతామని తెలిపారు. ఓటరు జాబితా సవరణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కును కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఓటర్లలో అవగాహన కల్పించేందుకు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు కూడా సహకరించాలని కోరారు. అర్హులైన ప్రతి ఓటరు సవరణ ప్రక్రియలో భాగస్వాములయ్యేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి. జ్యోతి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుమన్, జీపీఓలు, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సావాలకు నిర్వాహకులు ఏర్పాట్లు



**మోత్కూరు, సెప్టెంబర్ 13 ( వార్త వేదిక సూర్య):** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు (తొమ్మిది రోజులు ) జరిగే ఈ పండగ భక్తిశ్రద్ధలతో, చిన్న పెద్ద లేకుండా జరుపుకుంటారు. గ్రామాలు పట్టణాలు కాలనీలో ప్రత్యేక మండపాలను ముస్తాబు చేసి బొజ్జ గణపయ్య విగ్రహాలను ప్రతిష్టించి పూజలు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. విద్యా జ్ఞానం, ఐశ్వర్యం విజయాన్ని ప్రసాదించే దేవుడిగా ప్రచారాలతో సాంప్రదాయ రీతిలో పూజలు నిర్వహించి గణన అధిని భక్తులు ఆరాధిస్తారు... తొమ్మిది రోజులు పూర్తి చేసుకున్న తర్వాత విగ్నేశ్వరుని ఊరేగింపుగా నిమజ్జన కార్యక్రమాలు నిర్వహిస్తారు. గణనాథుడి ప్రతిమలకు ప్రతిష్టించి ప్రతిరోజు ప్రత్యేక పూజలు అభిషేకాలు హారతులు భజనలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఉత్సవ కమిటీలు ప్రణాళిక రూపొందించారు.

# స్వర్ణగిరిలో భక్తుల సందడి.. కిక్కిరిసిన ఆలయ ప్రాంగణం

**- వెంకటేశ్వర స్వామి దర్శనానికి భారీ రద్దీ.. ప్రసాదాల క్యూ లైన్లలోనూ అదే పరిస్థితి**



**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 13 ,వార్త వేదిక సూర్య :** భువనగిరి స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. వారాంతపు సెలవు కావడంతో స్వామివారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసరాల్లో భారీ రద్దీ నెలకొంది. దర్శనం కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్లలో భక్తులు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. ధర్మదర్శనానికి సుమారు ఐదు గంటలు, ప్రత్యేక దర్శనానికి సుమారు నాలుగు గంటల సమయం పడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో చిన్నారులు, మహిళలు, వృద్ధులు సైతం క్యూలైన్లలో నిరీక్షిస్తూ తమ వంతు కోసం ఎదురుచూశారు. ఇదే సమయంలో స్వామివారి ప్రసాదాలు పొందేందుకు ఏర్పాటు చేసిన క్యూలైన్లలోనూ భక్తుల రద్దీ భారీగా కనిపించింది. ఆలయ ప్రాంగణమంతా భక్తుల సందడితో నిండిపోయింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సిబ్బంది క్యూలైన్లను పర్యవేక్షిస్తూ అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో నామస్మరణ చేస్తూ తమ వంతు కోసం వేచి ఉన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**